RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 166 పేజీలు: 08 సోమవారం01 డిసెంబర్2025



## 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

ప్రజా గొంతుక డెస్క్ మొత్తం 37 మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని విడిచిపెట్టి అధికారుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 27 మందిపై ?65 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. ఈ భారీ లొంగుబాటు ఈ ప్రాంతంలో శాంతి స్థాపనకు ఒక కీలక ముందడుగుగా పరిగణించవచ్చు. ఛత్తీస్గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, దంతేవాడ పోలీసులు, సీఆర్పీఎఫ్ (%జ్రాఖీ%) సంయుక్తంగా ఈ ప్రాంతంలో శాంతి, పునర్నిర్మాణం కోసం కృషి చేస్తున్నాయి. బస్తర్ ఐజీ సుందర్రాజ్ పట్లింగం మాట్లాడుతూ, 'పూనా మార్గేం' బస్తర్ అభివృద్ధికి మార్గం సుగమం చేస్తోందని పేర్కొన్నారు.



## ఎస్ఐఆర్ గడువు వారం పొడిగింపు

ప్రజా గొంతుక డెస్క్ జరుపుతోన్న ఎస్ఐఆర్ గడువును వారం పొడిగించింది. ఈ మేరకు ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం.. ఎస్ఐఆర్ గడువు పొడిగింపు నేపథ్యంలో ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో డిసెంబర్ 9న విడుదల చేయాల్సిన ముసాయిదా ఓటర్ల జాబితాను డిసెంబర్ 16న విడుదల చేస్తారు.



## అమెరికా అభివృద్ధి భారతీయుల పుణ్యమే

ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ అమెరికాను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు కొన్ని సంవత్సరాలుగా భారత్ నుంచి టాలెంటెడ్ వ్యక్తులు వస్తున్నారని.. అలా అగ్రరాజ్యం ఇక్కడ వారికి ఉద్యోగాలు కల్పిస్తూ అమెరికా గణనీయంగా అభివృద్ధి చెందిందని స్పష్టం చేశారు. ప్రతిభావంతులైన భారతీయ ఉద్యోగుల కారణంగా అమెరికాకు భారీగానే ప్రయోజనం చేకూరిందని అన్నారు. అయితే.. వలస విధానాలపై అమెరికాలో వ్యతిరేకత పెరగడానికి గతంలో హెచ్-1బి వీసా కార్యక్రమం దుర్వినియోగం.. అలాగే గత ప్రభుత్వాల ఉదార వైఖరే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు.

## తెలంగాణ లో మరో 4 విమానాశ్రయాలు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని బలోపేతం చేయడంపై కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం మరియు రామగుండంలో కొత్త విమానాశ్రయాలు నిర్మిస్తామని ఆయన ప్రెస్‌మీట్‌లో వివరించారు. ఈ నాలుగు ప్రాంతాల్లో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణం పారిశ్రామిక అభివృద్ధికి, పర్యాటకానికి ఊతమిస్తుంది.








## మీరే అసలు విలన్లు

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ కౌంటర్ ఇస్తోంది. తెలగాణకు అసలైన విలన్లు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావే అని ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలే నిర్ణయించారని కాంగ్రెస్ ఎంపీ మల్లురవి కౌంటర్ ఇచ్చారు.

## ప్రభుత్వ సొమ్ముతో ప్రచారమా

### రేవంత్ పర్యటనను నిలిపివేయాలి



ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనకు సిద్ధమవ్వడంపై ప్రతిపక్ష ఎమ్మెల్సీ కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారువ్యవహారంపై కవిత తీవ్రంగా స్పందిస్తూ, ఇది "ముమ్మాటికీ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమే" అని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని ముఖ్యమంత్రి పర్యటనను వెంటనే నిలిపివేయాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం ట్వీట్‌తో సరిపెట్టకుండా, ఆమె తన అభ్యర్థనను అధికారిక రూపంలోకి తీసుకువెళ్లడానికి సిద్ధమయ్యారు. ఈ ఆరోపణలపై త్వరలోనే ఆమె ఎన్నికల సంఘానికి అధికారిక ఫిర్యాదు చేయనున్నారు.

## 100రవిలు పుట్టుకు వస్తారు..

ప్రజా గొంతుక డెస్క్ ఎన్నో తెలివి తేటలున్న ఇమ్మడి రవి అలా మారడానికి కారణం ఈ వ్యవస్థలేనన్నారు. ఐ బొమ్మలో తాను కూడా సినిమాలను ఫ్రీగా చూశాననిసీపీఐ నారాయణ తెలిపారు. ఆరేడు వందలు పెట్టి ఎలా చూసేదని నేను చూశానని పేర్కొన్నారు.ఒక హిడ్మాను చంపితే వెయ్యి మంది హిడ్మాలు పుడుతారని.. అలానే ఒక బొమ్మ రవిని చంపితేనో, జైల్లో వేస్తేనో మరో 100 మంది వస్తారని తెలిపారు. ఐ బొమ్మ రవిని ఉరి తీస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని.. సినిమా మాఫియాను ఉరి తీస్తే సమాజానికి ఉపయోగం ఉంటుందన్నారు. కోట్లు ఖర్చు పెట్టి టికెట్ ధరల కోసం ఆడుకుంటారని విమర్శించారు. సామాన్య ప్రజలను దోచుకోవడానికి ఈ ప్రభుత్వం సహాయం చేస్తుందా? అని ప్రశ్నించారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం01 డిసెంబర్2025

## వలిగొండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్

### అభ్యర్థిగా వెంకట్ పాపిరెడ్డిని గెలిపించండి



ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ నవంబర్ 30 ప్రజా గొంతుక ప్రతినిధివలిగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కుంభం వెంకట్ పాపిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారువెంకట్ పాపిరెడ్డి మంచి మనసున్న నాయకుడని వెంకట్ పాపిరెడ్డిని ప్రజలు ఆశీర్వదించి గెలిపించుకొని వలిగొండ టౌన్ లో ప్రతి కాలనీలో ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధికి పట్టం కడుదామని అన్నారు

## సుంకిశాల సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపించండి



చెరుకు లక్ష్మి శివయ్య గౌడ్ వలిగొండ నవంబర్30 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మన గ్రామానికి సేవ చేయడానికి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని గతంలో మన గ్రామానికి సేవ చేశానని మరొకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపించాలని చెరుకు లక్ష్మి శివయ్య గౌడు అన్నారు మీకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నెరవేరుస్తానని గ్రామాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతానని పార్టీలకు అతీతంగా నాకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తారని చెరుకు లక్ష్మీ శివయ్య గౌడ్ అన్నారు

## ప్రజలు ఆశీర్వదించండి



గ్రామ అభివృద్ధికై ప్రజా గొంతుకనై పోరాటం చేస్తాప్రజా గొంతుక డెస్క్ 30 నవంబర్రిపోర్టర్ జి రమేష్ నాయక్చిల్వూర్జిభి ఆ ర్ ఎ స్ పార్టీ తరుపున కొండాపూర్ గ్రామం ఎర్రకుంట తండా నుంచి సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్నానని దేవేందర్ నాయక్ అన్నారు గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తూ ప్రజల మధ్య తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నారు ప్రజలకు అండగా సేవగా ఉండాలనే సంకల్పంతో పనిచేస్తున్న దేవేందర్ నాయక్ స్థానిక సమస్యల పరిస్కారానికి ఎప్పుడు ముందుండే నాయకుడిగా గుర్తింపు పొందారు ప్రాంతా ప్రజలు కూడా ఆయన సేవ భావాన్ని మేచ్చుకుంటూ తమ మద్దతు ప్రకటిస్తూనట్లు తెలుస్తోంది ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి అంటూ దేవేందర్ నాయక్ విజ్ఞప్తి చేస్తున్నారని ప్రజా వర్గాలు వెల్లడించాయి కొండాపూర్ గ్రామంలో రాజకీయంగా కొత్త ఉత్సాహం యువకుల మద్దతు నాకే ఉందని తెలిపారు గెలిచిన వెంటనే తండాలో హనుమాన్ గుడి నా సొంత డబ్బులతో కట్టిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు



## మా ఓటు మద్యానికి డబ్బుకు అమ్ముకోము పగిళ్ల రామచంద్రం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ మండలం మేటి చందాపురం గ్రామపంచాయతీలో పగిళ్ల రామచంద్రం దంపతులు ఇప్పుడు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో వారి ప్రహరి గోడకు మా ఓటును డబ్బుకు మద్యానికి అమ్ముకోము అని హెచ్చరిక బోర్డు వ్రాసి పెట్టారు.పోటీ చేసే అభ్యర్థులు వారింటికి రాగానేహెచ్చరిక బోర్డు చదివి ఇంట్లోకి వెళ్లాలని బోడు రాసి పెట్టారు .మేటి చందాపురం.గ్రామ ప్రజలకు కనువిప్పు కలగాలని మన ఓట్లను 500 కు 1000. రూపాయలకు బిర్యానీకి ఓటును అమ్ముకోవద్దని మన ఓటు. మన ఇష్టం. మన గ్రామ ఓటర్స్ అందరూ ఆలోచించి మాలాగనే ఉండాలని పగిళ్ల రామచంద్రం జ్యోతి దంపతులు అన్నారు. ఆ దంపతులను మేటి చందాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఏర్పుల యాదయ్య ఏరుకొండ అబ్బాయిలు వారినిసాల్వాలతో సన్మానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో జోగు గణేష్, లప్పంగి సాయి, గుయ్యని రాములు ,బొల్లోజు రామాచారి ,మాడుగుల సాయి ,పగిళ్ల కవిత, సరిత ,ఎల్లయ్య ,యాదయ్య తదితరులు పాల్గొని సన్మానించడం జరిగింది.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి భారీ చేరికలు...





నూతన ఉత్తేజంలో పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న...ప్రజా గొంతుక న్యూస్/మేడ్చల్ మల్కాజ్గిరి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ రిపోర్టర్ పెల్లి మెల్లి సురేష్...మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు పనగట్ల చక్రపాణి గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ బిసి ముద్దుబిడ్డ తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికారి పార్టీలోకి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు చెందిన కీలక నేతలు కార్యకర్తలు తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార సాధనకై మల్లన్న ఆహ్వానం మేరకు వారి చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా జిల్లా అధ్యక్షులు చక్రపాణి గౌడ్ తో పాటు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సైనికుడు దేవేందర్ యాదవ్,గోపాల్ యాదవ్, మహేందర్ మరియు గత ఐదు సంవత్సరాల నుండి తీన్మార్ మల్లన్న టీం లో పనిచేస్తూ విశేష సేవలు అందించిన మల్లన్న వీరాభిమాని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి (మల్లంపేట్)క్రాంతి నగర్ కాలనీకిచెందిన పెల్లిమెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పహిల్వాన్ పురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించి గెలిపించండి

బద్దం కరుణ శ్రీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వలిగొండ నవంబర్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని పహిల్వాన్ పురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించిగెలిపించాలని బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి అన్నారు ఆదివారం భారీ ర్యాలీతో నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు నన్ను ఆశీర్వదించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తానని మీకు సేవకురాలుగా ఉంటానని ఆమె అన్నారు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు మహిళలు కోలాటంతో పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఆదివారం నామినేషన్ దాఖలు చేశారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బద్దం భాగ్యమ్మ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా గాజుల ఆంజనేయులు నియామకం

వలిగొండ నవంబర్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామానికి చెందిన గాజుల ఆంజనేయులు రెండవసారిఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు ఈ సందర్భంగా గాజులు ఆంజనేయులు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో రెండవసారి రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పనిచేస్తానని అలాగే రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు

## అంబేద్కర్ ఆలోచనలు అనుసరించాలి



జగిత్యాల జిల్లా నవంబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లోప్రతి ఆదివారం గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా చాడ వెంకటరమణ ఆర్య వైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొని గొల్లపెల్లి మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల,వేసి నివాళ్లు అర్పించరు. అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోని ప్రతి ఆదివారం జరిగె అంబేద్కర్ స్మరణం కార్య క్రమానికి నిర్వహించడం ఎంతో అభినందనీయం అని కార్య క్రమాన్నీ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పీఠికను కచ్చు కొమరయ్య సబ్యులు అందరి చేత చదివి వినిపించారు. అనంతరం చాడ వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకే దిక్సూచిగా నిలిచిన భారతరత్న అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ని ప్రపంచ దేశాలు పాటిస్తున్నాయి ఈ దేశ పౌరులమైన మనం అంబేద్కర్ ను ప్రతి ఆదివారం స్మరించుకోవడం గర్వకారణం అని తెలిపారు.హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో కచ్చు కొమురయ్య,చౌటపల్లి తిరుపతి,న్యాయ వాది చిర్ర దిలీప్,ఎర్ర సంపత్, వెలిచాలా బుచ్చన్న,క్యాస సతీష్,రజక సంఘం అధ్యక్షుల కలకోట సత్యం, బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఉపాధ్యక్షులు తుడుం నర్సయ్య,భోజనపు శ్రీనివాస్,సామల వీర స్వామి, చిట్యాల దుబ్బయ్య,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా మోదుగు బాలకృష్ణ..



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు 3న నామినేషన్ వేసేందుకు సిద్ధం.. తల్లాడ మండలంలోని కొడవటిమెట్ట(రెడ్డిగూడెం)గ్రామ పంచాయతీ సర్పంచ్ గా సామాజిక సేవకులు, బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ పోటీ చేయనున్నారు. సర్పంచ్ పదవి ఎస్సీ జనరల్ కు కేటాయించడంతో ఆయన పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. స్వగ్రామానికి చెందిన బాలకృష్ణ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆర్థికంగా అంచెలంచెలుగా ఎదిగారు. వాటితోపాటు స్వచ్ఛంద సంస్థలు స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులకు, నిరుపేదలకు, అట్టడుగు వర్గాల వారికి సహాయ సహకారాలు అందించారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో తల్లాడ మండల వ్యాప్తంగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు దుప్పట్ల పంపిణీ చేపట్టి సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా దూసుకెళ్లారు. ఈ నేపథ్యంలో స్వగ్రామానికి సేవ చేయాలనే తలంపుతో ఆయన బరిలో ఉండనున్నట్లు తెలిసింది. ఈ మేరకు డిసెంబర్ మూడో తేదీన ఆయన నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ మద్దతు సర్పంచిగా బరిలో ఉంటున్నానని, ప్రజలందరూ అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సాయంగా ఆర్థికంగా తోడ్పాటు అందిస్తానని ఈ సందర్భంగా బాలకృష్ణ తెలిపారు .

## కొండగట్టులో అగ్ని ప్రమాదం 26 ప్లాస్టిక్ బొమ్మల దుకాణాలు దగ్ధం





జగిత్యాల జిల్లా నవంబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులో శనివారం రాత్రి ప్రమాదవశాత్తు జరిగిన కరెంట్ సర్క్యూట్ కారణంగా వరుసగా ప్లాస్టిక్ బొమ్మల దుకాణాలకు మంటలు అంటుకుని భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో మొత్తం 26 దుకాణాలు పూర్తిగా దగ్ధం కాగా వ్యాపారులకు లక్షల రూపాయల నష్టం సంభవించింది.సమాచారం అందుకున్న వెంటనే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘటనాస్థలానికి చేరుకుని దగ్ధమైన దుకాణాలను స్వయంగా పరిశీలించారు. వ్యాపారులను పరామర్శించిన వారు వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని పోలీసులకు ఆదేశించినట్లు,దుకాణదారులకు విద్యుత్ శాఖ మరియు రెవెన్యూ శాఖల ద్వారా ప్రభుత్వ స్థాయి ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.చిన్న వ్యాపారులు నష్టపోకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.

# అంటరానితనం అంతం కోసం పోరాడిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



జగిత్యాల జిల్లా నవంబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గాజంగి నందయ్య అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ జగిత్యాల పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. బహుజనులు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ వర్గాలు మూతికి కుండా, నడుముకు తాటాకు కట్టుకుని దుర్భర జీవితం గడిపిన నేపథ్యంలో అంబేద్కర్ ఎన్నో అవమానలు ఎదురైనా ఉన్నత చదువులు చదివి విద్యా అనే ఆయుధం ద్వారా భారత దేశ రాజ్యాంగం రచన బాధ్యతలు మోసి పిడిత వర్గాల బలం, బలగం అయ్యారని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గాజంగి నందయ్య మాట్లాడుతూ.భారత రాజ్యంగాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిపిన మహొన్నత వ్యక్తి అంబేద్కర్ పేర్కొన్నారు. ప్రపంచంలో దేశాల్లో వారి వారి విశ్వాసాలను బట్టి భగవంతుని తరువాత అంబేద్కర్ కొలుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జై భీమ్... జై సంవిధన్... నినాదంతో రాజ్యాంగం పరిరక్షణకు చిత్త శుద్ధితో పని చేస్తుందని అన్నారు. తాను బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని డిసిసి అధ్యక్షులు గా నియామకం కబడ్డానంటే కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం దక్కుతుందని ఉదాహరణ అని స్పష్టం చేశారు. ఈ గొప్ప కార్యక్రమం ప్రతి మండల్ కేంద్రం, గ్రామాల్లో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య మట్టిపూలు పత్రిక సంపాదకులు, బండ శంకర్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, తుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్, కాయితీ శ్రీనివాస్ అధ్యక్షులు జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, కల్లేపల్లి దుర్గయ్య తాజా మాజీ కౌన్సిలర్,కంటె అంజయ్య ప్రధాన కార్యదర్శి పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, బొల్లం ప్రభాకర్, రుద్ర మనోహర్, దాసండ్ల కమలాకర్, దుమాల గంగాధర్ దళిత సంఘాల సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా, సంకె మహేష్,కటుకం రమేష్, మొహమ్మద్ ఫరీద్,అరికిల్ల రాజేష్, బంద్ర మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాల జిల్లా నవంబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోత్తునూరు గ్రామంలో లక్కం రాజయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారని పరామర్శించిన వారిలో ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులున్నారు.

## ఇంటీరియర్ డిజైన్ కంపెనీ ప్రారంభోత్సవం పాల్గొన్న చైర్మన్ మువ్వా



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు హైదరాబాద్లి: భువనపాలెం యలమంచి ప్రసాద్ గారు నూతనం గా బంజారాహిల్స్ లో ఏర్పాటుచేసిన %జూచీజ×ూజు% ఇంటీరియర్ డిజైన్ కంపెనీ ప్రారంభోత్సవం లో పాల్గొని, వారి వ్యాపార అభివృద్ధిని ఆకాంక్షించిన %ు+×ణజ% చైర్మన్ మువ్వా విజయబాబు గారులి. ఈ కార్యక్రమంలో పొంగులేటి, మువ్వా గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.

## సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి:



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం. (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం, బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. ఆదివారం చండూరు మండల పరిధిలోనినేర్మట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను గెలిపించుకోవాలని,ధనబలం కాదు,ప్రజాబలం ముఖ్యమని అన్నారు.అభివృద్ధి,సంక్షేమ పనుల కోసం పోరాడే కమ్యూనిస్టు కార్యకర్తలను ఎన్నుకోవడం ద్వారా గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు.ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు లోనుకాకుండా, ప్రజల కోసం పనిచేసే మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన అన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేర్మట గ్రామంలో సిపిఎం అభ్యర్థులు నాలుగు వార్డులకు పోటీ చేశారని, వీరి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సిపిఎం పార్టీ కార్యకర్తలకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, బల్లెం కవిత, సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం





గ్రామ పార్టీ నాయకుల నిర్ణయం మేరకే అభ్యర్థుల ఎంపిక-పార్టీ అభ్యర్థులను గెలిపించండి.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 30 నవంబర్ 2025.-డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట పర్యటనను విజయవంతం చేయాలి.లిచెన్నారావుపేట మండలం సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. చెన్నారావుపేట మండలం కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికను గ్రామ పెద్దలు,స్థానిక నాయకులు కలిసి చర్చించి ఖరారు చేయాలి.ఎక్కువ మంది పోటీదారులు ఉన్నా,అందరినీ కూర్చోబెట్టి గ్రామాభివృద్ధి సామర్థ్యం,ప్రజల ఆశీస్సులు,రిజర్వేషన్‌లను పరిగణలోకి తీసుకుని ఉత్తమ అభ్యర్థిని సర్పంచ్‌గా ఖరారు చేయండి.అదే విధంగా డిసెంబర్ 5న నర్సంపేటకు సీఎం రేవంత్ రెడ్డి గారు విచ్చేయనున్నారని,సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.నర్సంపేట నుండి వరంగల్ వరకు 4 లైన్ల రహదారికి మరియు మెడికల్ కాలేజీ బిల్డింగ్,ఇంటిగ్రేటెడ్ స్కూల్ బిల్డింగ్ నిర్మాణం శంకుస్థాపన, దుగ్గొండి మండలం తొగ్గరాయి ఆర్ అండ్ బి రోడ్డు నుండి పొనకల్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం కూడా శంకుస్థాపన చేయనున్నారని , వీటితో పాటు పాఖాల చెరువు ఆయకట్టు మరమ్మత్తులు మరియు కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని అన్నారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం కొరకు మండలాల వారీగా ఇంచార్జీలను కూడా నియమించామని,అందరూ సమిష్టిగా ఉండి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు ,డాక్టర్ పులి అనిల్ కుమార్ , నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య , నర్సంపేట మాజీ ఎంపీపీ చింతల సాంబారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాజీపేట గ్రామ అభివృద్ధికై నిస్వార్థంతో పనిచేస్తా నన్ను ఆశీర్వదించండి : వాకిటి గంగారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్ / రమాపతి రావు జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ధర్మాజీపేట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న వాకిటి గంగారెడ్డి ఆదివారం నాడు స్థానిక కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మాజీపేట గ్రామ నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని,గ్రామ అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తానని తెలిపారు ధర్మాజీపేట గ్రామంలో ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు.గ్రామంలోని అన్ని వార్డులలో మౌలిక సౌకర్యాల కల్పన,పరిసరాల శుభ్రత,కాలువల విస్తరణ,రహదారుల మరమ్మతులు అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని ప్రకటించారు.పార్టీలకు అతీతంగా,ప్రజలే తన బలం అని నమ్ముతున్నానని,వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని ఆశాభవాన్ని వ్యక్తపరిచారు. ఎవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా ధర్మాజీపేట గ్రామాభివృద్ధి,ప్రజలకు నిస్వార్థ సేవ అందించడమే, యువత ఆలోచనలతో సేవ చేయడమే తన లక్ష్యమని పునరుద్ఘటించారు . యువత గ్రామ ప్రజలతో కలిసి నామినేషన్ పత్రం సమర్పించడం జరిగింది అని తెలిపారు.

## మందమర్రి లో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినం పురస్కరించుకొని స్వెటర్ల పంపిణీ





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మందమర్రి ఆదివారం తెలంగాణ రాష్ట్ర మైనింగ్ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని, మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షులు రాకం సంతోష్ ఆధ్వర్యంలో మందమర్రి మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న 35 మంది పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం మందమర్రి మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో జరిగింది. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు ముఖ్యఅతిథిగా హాజరై, తన చేతుల మీదుగా కార్మికులకు స్వెటర్లు అందజేశారు.ఈ సందర్భంగా రాకం సంతోష్ మాట్లాడుతూ,"తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాల్లో పాల్గొని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నేత గడ్డం వివేక్ వెంకటస్వామి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాం. చెన్నూరు నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు ఆయన" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలోతెలంగాణ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధు,జిల్లా నృత్య కళా సమాఖ్య సభ్యులు రామగిరి అర్జున్, వేల్పుల రమేష్ బాబు, వడ్ల సాయి పలువురు కళాకారులు, పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందించిన మండల బి ఆర్ ఎస్ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 30 నవంబర్ 2025.చెన్నారావుపేట కాలనీకి చెందిన ,బి ఆర్ ఎస్ కార్యకర్త మాట్టేవాడ ఇస్మాయిల్ భార్య మాట్టేవాడ రజిత అనారోగ్యం తో బాధపడుతుండగా , రజితకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన చెన్నారావుపేట బి ఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి.స్థానిక పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి ఈరోజు వారి ఇంటికి విచ్చేసి వారిని పరామర్శించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు సహాయంగా అందించడం జరిగింది.బి ఆర్ ఎస్ గ్రామ యూత్ సభ్యుడు బారేపాక నవీన్ తల్లి చిలుకమ్మ అనారోగ్య కారణం వల్ల ఆపరేషన్ కాగా వారిని కూడా పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట సాంబయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి సాదు నర్సింగరావు, నాయకులు పసునూరి యాకోబు, పందిర్ల రాజేందర్, జెంగిలి కిరణ్,జెంగిలి పాణి, ఆకులపల్లి సుదర్శన్, బారేపాక నవీన్, ప్రవీణ్, పులిచెరు కనకరాజ్, మాదాసి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం01 డిసెంబర్2025

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



– ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 40 మంది బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు.– కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి.–ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండలం మల్లంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి క్యాంప్ ఆఫీస్ నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మల్లంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు బూరచందు తో పాటు 40 మంది బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆరెస్ మరియు ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని,రాబోయే రోజులలో ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి మంరింత అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల గెలిపి లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని, పార్టీలో కొత్త పాత తేడా లేకుండా ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డిడు తోకల శ్రీనివాస్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంగోలి రాజేశ్వరరావు ఒలిగ నర్సింగరావు మండలం మహిళా అధ్యక్షురాలు వెండి సక్కుబాయి మల్లంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ సర్వర్ మండలం మహిళా అధ్యక్షురాలు వెండి సక్కుబాయి మండల నాయకులు దారావత్ రాజు మండల కార్యదర్శి ఆమ్మా రోహిత్ యూత్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి సుమంత్ తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ ఎన్నికలలో భాగంగా చెన్నారావుపేట మండల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంమాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 30 నవంబర్ 2025.చెన్నారావుపేట మండల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో , సర్పంచ్ ఎన్నికలలో భాగంగా సమావేశం నిర్వహించగా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ.., నర్సంపేట నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి వర్సెస్ బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు రేవంత్ రెడ్డి మీద మా పార్టీ సర్పంచ్ అభ్యర్థులను పోటీ పెడుతున్నా నర్సంపేట ప్రజలు ఆశీర్వదించాలని కోరుతున్నానని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండేళ్లలో గ్రామాలలో ఏమి అబివృద్ధి చేశారో చెప్పాలి.రెండేళ్లలో నర్సంపేట అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఎందుకు సమీక్షించలేదు ? నిధులు ఎందుకు ఇవ్వలేదు ? , సమాధానాన్ని ప్రజలకు చెప్పాలని వివరించారు.నేను శాసన సభ్యునిగా,ఎమ్మెల్యే గారి సొంత ఊరుకు,సొంత మండలానికి బీ ఆర్ ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెన్నారావుపేట మండలంలోని అన్ని గ్రామాలను, తండాలను, పల్లెలను బీ ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధి చేసిందని,సన్న వడ్ల బోనస్ ఏమైంది,సంపూర్ణ రుణమాఫీ ఏమైంది,పెంచినా రైతు భరోసా ఏమైంది,మహిళలకు,వృద్ధులకు,యువతకు ఇచ్చిన హామీలు ఏమైనవో స్థానిక ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి నర్సంపేటలో సమాధానం చెప్పాలి.మహిళ సంఘాలకు,సొసైటీలకు చెందవలసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కమిషన్ల కోసం కాంటాలు కొట్టి నడిపిస్తున్నారని , రైతులు యూరియా కోసం కష్టపడుతుంటే ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు పట్టించుకోవడంలేదని , రెండు సంవత్సరాలలో ఒక్క రూపాయి నష్టపరిహారం ఇవ్వలేదని, ప్రభుత్వంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్నా నేను ప్రజలకోసమే ప్రతినిత్యం పనిచేస్తున్నానని, నాయకులు ఈ ఎన్నికలలో మరింత కష్టపడి పనిచేయాలని మార్గదర్శకం సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు,సొసైటీ చైర్మన్లు,మాజీ జడ్పీటీసీ,క్లస్టర్ బాధ్యులు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి,వర్కింగ్ ప్రెసిడెంట్,ఉప అధ్యక్షులు,అధికార ప్రతినిధి,మండల నాయకులు,సొసైటీ డైరెక్టర్స్,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసి లు,అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు. పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.









# తొగర్రాయి కాంగ్రెస్ జోరు కారు బేజారు

ప్రజా ప్రభుత్వాన్ని జై కొడుతున్న ప్రజలుకాంగ్రెస్ తోనే గ్రామల అభివృద్ధి సాధ్యంప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామాల్లో బి ఆర్ ఎస్ పార్టీ కి రాజినామ చేసి ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకానికి ఆకర్షితులై మన ప్రియతమ నాయకులు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తు తొగర్రాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు రాస చేరాలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది చేరినవారుమాజీ వార్డు సభ్యులు కాట్ల యాకయ్య కాట్ల అశోక్ కాట్ల రాజు కెంచ సాంబరాజు రాస కుమారస్వామి రాస కుమారస్వామి ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు చుక్కా రమేష్ గారు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు గారు గ్రామ సీనియర్ నాయకులు గిన్నె మోహన్, అమ్మ రోహిత్,కొత్తపెల్లి తిరుపతి,రాస చేరాలు,కెంచ సాంబయ్య,నరిగే ప్రవీణ్,బుడుగొండ లింగయ్య,కొలుగురు సుమంత్ గ్రామ నాయకులు తధితరులు పాల్గొన్నారు

# బీసీ ల రాజకీయ యుద్ధభేరి సభకు తరలి వెళ్లిన బీసీ శ్రేణులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు బీసీ జేఏసీ బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల నుండి మూడు కార్లు, ఒక బస్సులో 60 మంది బీసీ నాయకులు, మహిళలు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ దుగ్గొండి మండల నాయకులు కొలిపాక సుధాకర్, వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు మంచోజు సత్యనారాయణ, నర్సంపేట పట్టణ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్ పెరక, బీసీ సంఘం నాయకులు మద్దెల కొమురయ్య యాదవ్, చెన్నూరి స్వామి ముదిరాజ్, మరాటి కట్టయ్య, ఉప్పరి స్వామి ముదిరాజ్, అమ్మ రమేష్, నిమ్మనబోయిన ప్రభాకర్ ముదిరాజ్, అఖిల్, ఎంగళ సరోజన దూదిమట్ల కొమురుమల్లు, చుంచు స్వరూప,బయ్య స్వర్ణ, మాటేటి శైలజ, అంకాల సుజాత, నాగెల్లి సులోచన, శారద, స్పందన లతో పాటు బీసీ సంఘం నాయకులు తరలి వెళ్లారు.

# అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రులు, ఎమ్మెల్యే



ప్రజా గొంతుక / మల్యాల నవంబర్30మల్యాల మండలం కొండగట్టులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో భారీగా నష్టపోయిన బాధితులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి కలిసి పరామర్శించారు.?ఈ ప్రమాదంలో సుమారు 30 మందికి పైగా వ్యాపారస్తుల దుకాణాలు పూర్తిగా దగ్ధమై, భారీ ఆస్తి నష్టం జరిగింది. బాధితులను ఓదార్చి, వారికి ధైర్యాన్ని అందించారు.? తక్షణ సహాయం మరియు భరోసాఈ సందర్భంగా, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ...ప్రమాద బాధితులలో ఒక్కో కుటుంబానికి తక్షణ సహాయంగా ?20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.ప్రమాదంలో నష్టపోయిన ఏడు దుకాణాల యజమానులకు మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని ఏడు లక్షల రూపాయల రుణాలను ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు.రేపు ప్రారంభం కానున్న రోడ్డు పనుల పునరాలోచన చేసి, వారికి విద్యుత్ కనెక్షన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు.భవిష్యత్తులో బాధితులను ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ లో కార్మిక శాఖ మంత్రి వివేక్ జన్మదినం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదినం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి పట్టణ అధ్యక్షులు పల్లె రాజు. ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపినారుఅనంతరం డిసిసి అధ్యక్షులు రఘునాథరెడ్డి మాట్లాడుతూ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశీస్సులతో డిసిసి అధ్యక్షునిగా నియమితులైనని కృతజ్ఞతగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థగతపరంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించడానికి శాయశక్తుల కార్యకర్తలతో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, జిల్లా అధికార ప్రతినిధి వొద్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్ గాండ్ల సమ్మయ్య అబ్దుల్ అజీజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పల్లె దినేష్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ భువనగిరి రవీందర్, ఎన్ ఎస్ యు ఐ రామ్ సాయి, రామకృష్ణ, ఐ ఎన్ టి యు సి నాయకులు రాంబాబు మాజీ మున్సిపల్ ,వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి పలిగిరి కనకరాజు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# వంగవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సిద్దిపోగు ప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోగల వంగవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీ సిద్దిపోగు ప్రసాద్ మరియు వార్డ్ మెంబర్స్ మొదటి వార్డు నెంబర్ గా యేసుపోగు ప్రభాకర్ రెండవ వార్డ్ మెంబర్ గా దొండపాటి కళ్యాణి మూడవ వార్డు నెంబర్ గా దర్శి తిరుపతిర నాలుగవ వార్డు మెంబర్ గా దర్శి కృష్ణ ఐదవ వార్డు మెంబర్గా ఆరవడు పలగానే సప్తం మహేశ్వరి ఆరో వార్డు నెంబర్ గా పలగాని రాణి ఏడవ వార్డు నెంబర్ గుగులోతు శ్రీను. ఎనిమిదవ వార్డు నెంబర్ గా బుక్య రమాదేవి తొమ్మిదవ వార్డ్ నెంబర్ గా ధారావత్ రాము 10వ వార్డు నెంబర్ గా తోటపల్లి ఇందిరమ్మ వారి పరిహారంతో కలిసి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధిర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి ఐలూరి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న పెద్దలు సానుభూతిపరులు ఇంకా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మావోయిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుకలవేనిశంకర్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం కారుకూరి నాగేష్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మావోయిస్టుల పట్ల తన వైఖరిని పునరాలోచించి, శాంతి చర్చల ద్వారా సమస్యకు పరిష్కార మార్గం ఎంచుకోవాలని సూచించారు. మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మా మృతి చెందిన ఘటనను బూటకపు ఎన్‌కౌంటర్‌గా అభివర్ణిస్తూ, దానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మెజారిటీ ప్రజల ఆలోచనలకు కేంద్ర ప్రభుత్వం గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదే విధంగా డిసెంబర్ 26న రామకృష్ణాపూర్‌లో సిపిఐ వంద సంవత్సరాల శత జయంతి ముగింపు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని అలాగే. రాబోయే సర్పంచ్ వార్డ్ మెంబర్ ఎన్నికల్లో సిపిఐ బలపరుస్తున్న అభ్యర్థులను అత్యధిక గ్రామపంచాయతీలలో గెలిపించాలని ఈ సందర్భంగా పార్టీ క్యాడర్కు పిలుపునిచ్చినారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, మిట్టపల్లి వెంకటస్వామి, చిప్ప నర్సయ్య, బొల్లం పూర్ణిమ, రేగుంట చంద్రశేఖర్, రేగుంట చంద్రకళ, జోగుల మల్లయ్య, ఇప్పకయల లింగయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, దుర్గారాజ్, ఆడెపు రాజమోగిలి, కొండు బాణేష్, దేవి పోచన్న తదితర జిల్లా, పట్టణ, మండల కార్యదర్శులు.పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ప్రభుత్వంమెడల్‌వంచాలంటే బిఆర్‌ఎస్ అభ్యర్థి గెలవాలి.





ప్రజా గొంతుక న్యూస్/ఓదెల స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి అని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. డిసెంబర్‌లో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లోఆదివారం రోజున ఓదెల మండల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులకు పలు సూచనలు చేస్తూ ఆయన మాట్లాడారు,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తూ సాగుతుందని విమర్శించారు. అలాంటి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే స్థానిక సంస్థలలో బిఆర్‌ఎస్ అభ్యర్థులను విజయం సాధింపజేయాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటికి తిరిగి ప్రజలతో నేరుగా మాట్లాడి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు %-% 420 హామీలు శూన్యమైపోయినట్లు ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.కెసిఆర్ పాలనలో రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని, రైతుబంధు, రుణమాఫీ, ఉచిత నీటి సౌకర్యంతో వ్యవసాయం అభివృద్ధి పథంలో నడిచిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు గంటల తరబడి లైన్లలో నిలబడే పరిస్థితి వచ్చిందని, మహిళలకు వాగ్దానం చేసిన నాలుగువేల పెన్షన్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.ఈ విధంగా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లి, బిఆర్‌ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలనే సంకల్పం తో అందరూ ముందుకు సాగాలని దాసరి మనోహర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్, మాజీ వార్డ్ మెంబర్లు , బి ఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన

మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్ ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండినర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి యువతను ఎల్లప్పుడు రాజకీయంగా అండగా నిలుస్తూ యువతను ముందుకు నడిపే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో మైసంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నేడు ముద్దునూరు గ్రామపంచాయతీలో నామినేషన్ దాఖలు చేసిన నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్ ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి దిలీప్ కుమార్, సామల కిరణ్, తదితరులు పాల్గొన్నారు..



# సతీష్ ఆధ్వర్యంలో వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు కళకళలాడిన ఓదెల

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి 68వ జన్మదిన వేడుకలు శుభపర్వదినంలా ఘనంగా నిర్వహించారు. భక్తి, భవ్యతల నడుమ జరిగిన ఈ కార్యక్రమాన్ని అల్లం సతీష్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, అల్లం సతీష్ "ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వివేక్ వెంకటస్వామి సేవలు ఎనలేవు. ఆయన చూపుతున్న ప్రజాప్రయోజన మార్గదర్శనం తెలంగాణను అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపిస్తోంది. ఇలాంటి నాయకుడు ఇంకా ఎన్నో ఉన్నత స్థానాల్లో సేవలందించాలని, ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజల కోసం వెలుగునిలువగా నిలవాలని శ్రీ మల్లికార్జున స్వామివారిని మనసారా ప్రార్థిస్తున్నాం" అని అన్నారు.తరువాత స్వీట్లు పంచుతూ హర్షాతిరేకంగా సంబరాలు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీలు ఆవుల ముత్తయ్య, సాతూరి రవి, వంగ రవీందర్, పల్కల సాగర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, గీస రాజు, శ్రీమంతుల చంద్రయ్య, అల్లువెల్లి రవీందర్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



# పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండిబీఆర్‌ఎస్‌లోచేరికలు.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండలం పాశం వారి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గుర్రంపోడు మండలంలోని మక్కపల్లి గ్రామానికి చెందిన అందుగుల శ్రీనయ్య,కోరె సంజీవ,బల్లెం రాంబాబు,అందుగుల శివ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో అత్యధిక సర్పంచ్ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి,మేక రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ మధుసూదనా చారి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(నవంబర్ 30) : శాయంపేట మండలం మైలారం గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొర్రె పెద్ద కొమరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి కొమురయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొడిచెట్టి గణేష్, జూపాక మహేందర్, అరకిల్ల విజయ్, పల్లె పోయిన సారయ్య ,తరుణ్, గోపి, చంద్రమౌళి,రామన్న , గజ్జి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సతీష్ ఆధ్వర్యంలో వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు కళకళలాడిన ఓదెల





ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి 68వ జన్మదిన వేడుకలు శుభపర్వదినంలా ఘనంగా నిర్వహించారు. భక్తి, భవ్యతల నడుమ జరిగిన ఈ కార్యక్రమాన్ని అల్లం సతీష్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, అల్లం సతీష్ "ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వివేక్ వెంకటస్వామి సేవలు ఎనలేవు. ఆయన చూపుతున్న ప్రజాప్రయోజన మార్గదర్శనం తెలంగాణను అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపిస్తోంది. ఇలాంటి నాయకుడు ఇంకా ఎన్నో ఉన్నత స్థానాల్లో సేవలందించాలని, ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజల కోసం వెలుగునిలువగా నిలవాలని శ్రీ మల్లికార్జున స్వామివారిని మనసారా ప్రార్థిస్తున్నాం" అని అన్నారు.తరువాత స్వీట్లు పంచుతూ హర్షాతిరేకంగా సంబరాలు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీలు ఆవుల ముత్తయ్య, సాతూరి రవి, వంగ రవీందర్, పల్కల సాగర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, గీస రాజు, శ్రీమంతుల చంద్రయ్య, అల్లువెల్లి రవీందర్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 30 : మెదక్ జిల్లా. శివంపేట మండలం,తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్ శంకర్ ముదిరాజ్ ఆంజనేయులు గౌడ్ మరియు 30 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కండువాలు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,కందికొండ అశోక్,గేమ్సింగ్ నాయక్,సూర్యం చౌహన్,శ్రీకాంత్, రమేష్,నర్సింలు కృష్ణ ఉన్నారు.

# ప్రజలే ప్రాధానం..సుల్తానాబాద్ కొత్త ఎస్సై చంద్రకుమార్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా చంద్రకుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజల భద్రతనే తన మొదటి కర్తవ్యంగా భావిస్తానని, పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే అభయస్థానంగా మారేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాలలో చిన్నచిన్న గొడవల నుంచి పెద్ద నేరాల వరకు, ప్రతి సమస్యను సమయానుసారం పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్టు చెప్పారు.మహిళల భద్రత, బాలికల రక్షణ, యువతలో మాదకద్రవ్యాల నివారణపై ప్రత్యేక చర్యలు చేపడతానని ఎస్సై చంద్రకుమార్ హామీ ఇచ్చారు. ప్రజలు పోలీసులపై నమ్మకంతో ముందుకు రావాలని, ఏ సమస్య వచ్చినా భయం లేకుండా స్టేషన్‌కు రావాలని కోరారు. "ప్రజలే మా శక్తి%ొ% మీ సహకారంతో సుల్తానాబాద్‌ను శాంతి%-%సౌహార్దాల కేంద్రంగా నిలబెట్టటం మా లక్ష్యం" అని ఎస్సై చంద్రకుమార్ అభిప్రాయపడ్డారు.



# శ్రీ శ్రీ కళావేదికఆధ్వర్యంలో డిసెంబర్ 7న 159 వ శతాధిక కవి సమ్మేళనం

శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు పోతుగంటి వీరాచారి ప్రజా గొంతుక న్యూస్,(నవంబర్ 30)సూర్యాపేట:అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం ఆధ్వర్యంలో,నిరంతర సాహితీ యాత్రలో భాగంగా డిసెంబర్ 7వ తేదీన ఆదివారం నాడు జయభాస్కర బ్రాకెట్ హాల్ ఖమ్మం రోడ్ లో జాతీయస్థాయిలో శతాధిక కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు పోతుగంటి వీరాచారి తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. అత్యంత వైభవంగా శ్రీ శ్రీ కళా వేదిక 159 వ జాతీయ శతాధికా కమిటీ సమ్మేళనం జరగనుందని తెలంగాణ, ఒరిస్సా,కర్ణాటక ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుంచి కవులు పాల్గొంటారని సూర్యాపేట జిల్లాలో ఉన్న కవులు కూడా పాల్గొనవలసిందిగా కోరుతూ వీరందరినీ సాహితీ వసంతోత్సవం పేరిట సత్కరించే సత్కరించనున్నట్లు చెప్పారు. ఇది అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 159 వ శ్రీ శ్రీ కళావేదిక ఫెస్ట్ గా పేర్కొన్నారు. స్థానిక సూర్యాపేట జిల్లా సారధ్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని కవిత గానం సదస్సు,పుస్తకావిష్కరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. తెలుగు భాష,సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా శ్రీ శ్రీ కళావేదిక నిరంతర సాహితీ కార్యక్రమాలలో భాగంగా ప్రతీ నెలా ఒక్కో జిల్లాలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏ విధమైన ఫీజు లేకుండా పాల్గొన్న కవులకు కళాకారులు అందరినీ జ్ఞాపికా,శాలువా, పూలదండ ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు పోతుగంటి వీరాచారి కన్వీనర్ హమీద్ ఖాన్,ఉపాద్యా క్షులు గుండెపురి ఉపేంద్ర చారి, దురుసోజు శ్రీనివాస చారి,మహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ కార్యదర్శి నల్లగొండ జ్వాల,వనం మంజు భార్గవి, శివరాత్రి వెంకన్న, హలీముద్దీన్ లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం01 డిసెంబర్2025



# జర్నలిస్టు కుటుంబానికి ధైర్యం చెప్పిన మాజీ జెడ్పిటిసి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల గ్రామానికి చెందిన పత్రికా జర్నలిస్ట్ చెరుకు శంకరయ్య కుమారుడు చెరుకు గణేష్ ఇటీవల అకాలమరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ దుర్ఘటనతో మానసికంగా కుంగిపోయిన శంకరయ్య కుటుంబాన్ని ఆదివారం మాజీ జెడ్పిటిసి గంట రాములు పరామర్శించారు.మృతి చెందిన గణేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన గంట రాములు, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. “కొడుకును కోల్పోవడం ఏ తండ్రికైనా భరించలేని బాధ. మీ కుటుంబానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను,” అంటూ రాములు ఆప్యాయంగా ఆదుర్దా పలికారు.ఈ సందర్భంగా బుద్దే పోశెట్టి, వెంకటస్వామి, బోయ సదానందం, పోలోజు రమేష్, చెరుకు మహేష్ తదితరులు పాల్గొని శంకరయ్య కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామస్తులు కూడా పెద్దఎత్తున హాజరై గణేష్ కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.



# వసంత్ విహార్ కాలనీలో సీసీ రోడ్స్ ప్రారంభం

కుత్బుల్లాపూర్ నవంబర్ 30 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వసంత్ విహార్ కాలనీలో రూ.24.5 లక్షల వ్యయంతో నూతనంగా శాంక్షన్ అయి నిర్మించబడిన సీసీ రోడ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ఎమ్మెల్యే కేపీ వివేకానందతో కలిసి సీసీ రోడ్స్‌ను ప్రారంభించిన 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి.అనంతరం వసంత్ విహార్ కాలనీలో పర్యటించి, కాలనీలో ఉన్న ఇతర సమస్యల వివరాలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్న 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి.ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, వసంత్ విహార్ కాలనీ అధ్యక్షులు దేవేంద్రబాబు నిమ్మగడ్డ, ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేణు, ఝాన్సీ, చంద్రశేఖర్, వెంకట్, సోనీ, దీపిక తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కువ గ్రామ పంచాయతీలను ఏకగ్రీవం అయ్యేలా చేయండి





ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(నవంబర్ 30) :శాయంపేట మండలంలో వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు.
ఆదివారం మండల కేంద్రంలోని ఎస్ వీ కే కే ఫంక్షన్ హాల్లో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో జరిగిన సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ శ్రేణులకు పలు సూచనలు చేశారు. అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకోవాలని, వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ రిజర్వేషన్లు వచ్చిన గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కడైనా ఆర్థికంగా బలహీనంగా ఉంటే, ఆ గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు ఆ అభ్యర్థి విజయానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలను, నాయకులను సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టుకుని గెలిపించుకుని రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్బు ప్రకాష్ రెడ్డి, చల్ల చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షులు సాధు నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గ్రామా గ్రామాన బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి - ఆముదాల రమేష్



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేటభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఃఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో 172 గ్రామ పంచాయితీలల్లో సర్పంచ్ అభ్యర్థులుగా,1480 వార్డ్ సభ్యులుగా యువకులకు అవకాశం కల్పిస్తున్నా, పార్టీ బిజెపి పార్టీగ్రామ గ్రామన యువకులను ప్రజాప్రతినిధులను చేస్తే,గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుంది.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ మరియు బి ఆర్ ఎస్ పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదుకాంగ్రెస్ మరియు బి ఆర్ఎస్ పార్టీలకు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు గురిజాల క్రాస్ నుండి కోనాపురం వరకు డబుల్ రోడ్ నిర్మాణానికి 6 కోట్ల రూపాయల నిధులు ప్రధాన మంత్రి సడక్ యోజన పథకం ద్వారా మంజూరు చేసింది మన కేంద్ర ప్రభుత్వంఉచిత రేషన్ బియ్యంలో 5 కిలోల ఉచిత బియ్యం అందిస్తుంది కేంద్ర ప్రభుత్వం,మన నరేంద్ర మోదీ గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ పంచాయితీలకు నిధులు మంజూరు చేస్తుంది కేంద్ర ప్రభుత్వం,అదీ మన బీజేపీ ప్రభుత్వం,అందుకే గ్రామా పంచాయితీలల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలీ,మిగతా పార్టీల వ్యక్తులకు ఓటు అడిగే నైతిక హక్కు లేదుమన గురిజాల గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లల నిర్మాణం కోసం నిధులు కేంద్ర ప్రభుత్వ నిధులుమన గ్రామంలో వీధి లైట్ల ఏర్పాటు,స్మశాన వాటిక నిర్మాణం,రైతు వేదిక నిర్మాణం,డంపింగ్ యార్డు నిర్మాణం,పల్లె ప్రకృతి వనం, నర్సరీ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేసింది మన బీజేపీ ప్రభుత్వం,మన నరేంద్ర మోదీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అని మేమే ఇస్తున్నాం 5 లక్షల రూపాయలు అని చెప్తూ ప్రజలను మోసం చేస్తుంది,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 2,75000 రూపాయలు ఇస్తుంది మన కేంద్ర ప్రభుత్వం గ్రామల్లో మరుగుదొడ్ల నిర్మాణం కోసం,ఇంకుడు గుంతల నిర్మాణం కోసం,సైడ్ కాలువల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తుంది కేంద్ర ప్రభుత్వంరైతులకు సంవత్సరానికి 6000 రూపాయలను అందిస్తుంది మన మోదీ ప్రభుత్వం,అలాగే ఎరువులపై సబ్సిడీ అందిస్తుంది మన బీజేపీ ప్రభుత్వం అందుకే ప్రజలు ఆలోచించి మాకు ఓటు వెయ్యాలిఇలా మరెన్నో పథకాల ద్వారా గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తుంది,అసలు గ్రామ పంచాయితీలు నడుస్తుంది కేంద్ర ప్రభుత్వ నిధులతోనే

# ఉచిత చేప పిల్లల పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడుపల్లి గ్రామ చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున తంగడుపల్లి చెరువులో మత్స్య శాఖ అధికారులు మరియు మత్స్య సహకార సంఘం సభ్యుల సమక్షంలో చేపపిల్లలను వదలడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో తంగడుపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గట్టు వెంకటేశం ముదిరాజ్ కోషాధికారి చిత్రాల నరసింహా ముదిరాజ్ మునుగోడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల రాజు ముదిరాజ్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బండి రాజు ముదిరాజ్,బొల్లమోని శ్రీకాంత్ ముదిరాజ్ సంఘం సభ్యులు గట్టు లింగస్వామి ముదిరాజ్ సొప్పరి శ్రీను ముదిరాజ్ కొలకలపల్లి మమత ముదిరాజ్ ,బొల్లమోని సుజాత ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి మీదా జీవిస్తున్న ప్రతి జీవిలో భగవంతుడు ఉంటాడు



ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో ఆదివారం రోజు శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నప్రసాద వితరణ లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్-మంజుల దంపతులు కూతురు అల్లుడు కొండూరు ప్రణయ-భార్గవ్, సత్యనారాయణ-పద్మ, మునుకుంట్ల సత్యనారాయణ, దొనకొండ కృష్ణ,సుర్వి జగత్ కుమార్,మహేష్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద ఇతరులు చేసినారు ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతు మా కుటుంబం ప్రతి సంవత్సరం చౌటుప్పల్ అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప మాల వేసుకున్న భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నాం ఈ భూమి మీదా జీవిస్తున్న ప్రతి ప్రాణిలో భావంతుడు ఉంటాడు అందుకే మనం నిత్యం దేవుని నామస్మరణ చేసుకుంటూ ఉండాలి అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి,ఉపాధ్యక్షులు తూర్పటి శంకర్ గురుస్వామి,ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు,కంచరకుంట్ల వెంకటరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,సుక్క సుదర్శన్,ఉస్కాగుల నాగరాజు,మోపర్తి దేగేశ్వర్ రావు,గుత్తికొండ సుధీర్,బోరేం రాజశేఖర్ రెడ్డి, బొడిగె బాలకృష్ణ,తిరందాస్ జగన్నాథం,కుంటల శశికాంత్,పాశం కృష్ణ,దేప అనిల్,దొర్నాల పాండు,గుండెబోయిన అంజయ్య,పెంబర్ల గణేష్, పల్సం రాజేష్,బద్దం మధుసూదన్ రెడ్డి, బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి,ఇమ్మడి ఈశ్వర్,మంద విజయ్ రెడ్డి,ఎస్ ఆర్ సి తెజేశ్వర్,చెరుకుపల్లి కౌశిక్ రెడ్డి, జోగేరందర్, తదితరులు పాల్గొన్నారు.

# మాచవరం సర్పంచ్ అభ్యర్థిగా శ్రీనివాస్ చౌదరినామినేషన్‌దాఖలు



ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది నవంబర్ 30) మెదక్ మండలం మాచవరం గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థి గా శ్రీనివాస్ చౌదరి నామినేషన్ దాఖాలు చేయడం జరిగింది.
మాచవరం గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు భవిష్యత్తులో మాచవరం గ్రామపంచాయతీని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోమెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మొల్సబ్, మాజీ సర్పంచ్ సంధ్య రాణి, మాజీ ఉప సర్పంచ్ వేణు గౌడ్, కాంగ్రెస్ నాయకులు శేషు, మ్యాకల రవి, రామకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# సోషల్ మీడియా వేదికల్లో రెచ్చగొట్టే ద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు.




ఎస్ఐ హాలియా.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్ హాలియా: నవంబర్ 30 సోషల్ మీడియా వేదికల్లో రెచ్చగొట్టే ద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు..వర్గవైమనస్యాలుసోషల్ మీడియా వేదికల్లో రెచ్చగొట్టే ద్వేషపూరిత వర్గవైమనస్యాలు రేకెత్తించే వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోలు పెడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.ఎన్నికల సమయంలో శాంతి భద్రతల కోసం ప్రజలందరూ సహకరించండి.

# మల్లన్న పేటలో అందరు బహార్ అట ఆడుతున్న వ్యక్తి అరెస్ట్



జగిత్యాల జిల్లా నవంబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరుగుతున్న శ్రీ దొంగ మల్లన్న జాతర ఉత్సవంలో ఒక వ్యక్తి బెట్టింగ్ టోకెన్స్ ద్వారా గ్యాంబ్లింగ్ (అందర్ బహార్) ఆట ఆడుతున్నడన్న సమాచారం మేరకు గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి అతని అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుండి 4000/- రూపాయలు నగదు మరియు మూడు బెట్టింగ్ టోకెన్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయనైనది.



# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఏర్పాటు చేయాలి..

మాజీ ఎమ్మెల్సీ దేవి శ్రీ ప్రసాద్ నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: నవంబర్:30 రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఏర్పాటు చేసి బ్రాహ్మణులకు సంక్షేమ అభివృద్ధి పథకాలను వర్తింపజేయాలని తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్సీ దేవి శ్రీ ప్రసాద్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజకీయాలలో బ్రాహ్మణుల ప్రాధాన్యత తగ్గుతుందని సరైన ప్రాతినిధ్యం లేదని పార్టీలకు అతీతంగా బ్రాహ్మణులంతా ఐక్యమై బ్రాహ్మణుల హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.కేసీఆర్ పాలనలో బ్రాహ్మణ భవన్ నిర్మించారని,ధూప దీప నైవేద్యాలకు ప్రభుత్వం నిధులు ఇచ్చిందని, యాదాద్రి ఆలయాన్ని పునర్నిర్మించిందని, అదే తరహాలో ఈ ప్రభుత్వం కూడా పనిచేయాలన్నారు, ప్రభుత్వం ఆలయాలలో పనిచేసే అర్చకుల ను పర్మినెంట్ చేయాలని కొత్త నోటిఫికేషన్ ఇవ్వవద్దని కోరారు.బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ కొలనుపాక రవికుమార్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా బ్రాహ్మణుల అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ తో ఆత్మీయ సమావేశం నిర్వహించి బ్రాహ్మణుల ప్రాధాన్యతను పెంచే విధంగా చర్చించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఏ పార్టీ నుండి బ్రాహ్మణులు పోటీ చేసిన తాము మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామని అన్నారు. అలాగే రాజకీయాలలో బ్రాహ్మణుల ప్రాధాన్యతను పెంచే విధంగా సంఘం సహకరిస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో బ్రాహ్మణుల కోసం ఒక భవన నిర్మాణం చేపడుతున్నామని బ్రాహ్మణులలో ఎవరైనా కిరాయి ఇళ్లలో ఉండి చనిపోతే అంత్యక్రియలకు ఇబ్బందిగా ఉంటుందని బ్రాహ్మణ సంఘం భవనం నిర్మిస్తున్నామని అ%శీ% దుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారని త్వరలోనే భవన నిర్మాణం చేపడతామన్నారు. ఈ సమావేశంలో కో కన్వీనర్లు మంత్ర వాది శ్రవణ్ కుమార్. అభిలాష్. పొలిటికల్ కన్వీనర్ యమునా పాఠక్, నీరజ,వింజమూరు మనోహర్రావు,చక్కిలం వేణుగోపాలరావు,ఉమ్మడి జిల్లాల నుండి అనేకమంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



హైదారాబాద్, నవంబర్ 30 ( ప్రజా గొంతుక ) మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను శుక్రవారం జాతీయ అధ్యక్షులు జాతీయ వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ ఆధ్వర్యంలో అత్తాపూర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామక్రిష్ణ లు హాజరయ్యారు. అనంతరం ఆయన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుమారు వంద మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... సమ సమాజ స్థాపనకు, బడుగ, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం కలిసి నడుద్దామన్నారు. భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని వడ్డెర సామాజిక వర్గం సమస్యలు, వారి అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్పందించారు. వడ్డెర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేస్తామని, స్థానికంగా ఉన్న వడ్డెర బస్తీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.వడ్డెర సమాజం విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే అన్నారు. స్థానికంగా ఉన్న వడ్డెరల మౌలిక సదుపాయాల పరంగా అవసరమైన చర్యలను చేపడతామని భరోసా ఇచ్చారు. వడ్డెర్లను ఆర్థిక%–%సామాజికంగా మరింత బలపరిచే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆదాయం, అంటరానితనం విముక్తి చేయటానికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వల్లేపు శివకుమార్, జాతీయ యువజన అధ్యక్షుడు వేముల భరత్, జాతీయ కోశాధికారి బత్తుల లక్ష్మి కాంతయ్య, జాతీయ ఉపాధ్యక్షుడు దండుగుల మైసయ్య, గ్రేటర్ అధ్యక్షుడు బోదాసు రవి, గ్రేటర్ మహిళ అధ్యక్షురాలు మక్కల ధనలక్ష్మి, జాతీయ కార్యదర్శి పల్లపు రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జెరుపటి రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముధంగుల ఆంజనేయులు, జెరిపాటి మధు, గోగుల రమేష్, గుంజ ఆంజనేయులు, లక్ష్మి నారాయణ, వల్లేపు గిరీష్, దండుగుల రామకృష్ణ, కోమీరే శ్రీనివాస్, వేముల యాదయ్య, పిట్ల ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



# గెలిస్తేఅభివృద్ధి చేస్తా...

## సర్పంచ్ అభ్యర్థిగా పోతుల వెంకటేష్ నామినేషన్...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని పోతుల వెంకటేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా పోచన్నపేట క్లస్టర్ వద్ద బిఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్లి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఐదో వార్డుకు బొట్టు సుధాకర్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను ప్రజలు ఆశీర్వదించాలని, సర్పంచ్ ఎన్నికలలో గెలిచి గ్రామ అభివృద్ధికి ముందుంటానని, గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటికి సంబంధించిన నిధుల కోసం ప్రభుత్వం వద్దకు వెళ్లి సంబంధించిన అధికారులతో మాట్లాడి గ్రామానికి రావలసిన ప్రభుత్వ నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని గ్రామాభివృద్ధి తన లక్ష్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలు నాయకులు కార్యకర్తలు తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏ భాస్కర్ రెడ్డి, కే బాల్రెడ్డి ,దయాకర్ రెడ్డి, ఏ.రాజిరెడ్డి బిఆర్ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభించిన జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి








ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ అధ్యక్షతన మండల కమిటీ ఏర్పాటు చేసిన నూతన బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల ప్రతాప్ రెడ్డి వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో సర్పంచ్ అభ్యర్థులకు మరియు వార్డు సభ్యులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో వైకుంఠధామాలు కావచ్చు, రైతు వేదికలు కావచ్చు, సీసీ రోడ్లు కావచ్చు, వీధి ఎల్ఈడి లైట్లు కావచ్చు, మరుగుదొడ్ల నిర్మాణం కావచ్చు, ప్రతి ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారే ఇస్తున్నారని, రైతులకు ఫసల్ బీమా యోజన కావచ్చు యూరియా సబ్సిడీ పేదలకు అందుతున్న ప్రతి ఒక్క పథకం నరేంద్ర మోడీ గారి ప్రభుత్వమే ఇస్తుందని అన్నారు, ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూ ప్రజలను దోచుకుంటూ తింటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు బూటకు మాటలతో ఇంకెన్నాళ్లు పబ్బం గడుపుతుందని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి ఉంటే ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నెరవేర్చి స్థానిక సంస్థల్లో పోటీ చేయాలని లేకుంటే ప్రజలే బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల నాయకులు మరియు యువమోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవు నాంపల్లి ఎస్సై లింగారెడ్డి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా సోషల్ మీడియాలో ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని నాంపల్లి ఎస్సై లింగారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ ఉన్నందున సామాజిక మాధ్యమాల ద్వారా ఎవరైనా ప్రజాశాంతి భంగంగా కలిగే విధంగా రెచ్చగొట్టి వ్యాఖ్యలు చేసిన పోస్టు పెట్టిన రాజకీయ దూషణలో జరిపిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండలంలోని ప్రజలు ఎన్నికల కోడిని దృష్టిలో ఉంచుకొని శాంతి యుత వాతావరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేలా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా హరిహరపుత్ర అయ్యప్ప పడిపూజ...

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: నవంబర్:30 నల్లగొండ పట్టణం రామగిరి కనకదుర్గ ఆలయం సమీపంలో ఉన్న పులిపాటి మహేష్ ప్రణీతల నివాసంలో ఆదివారం అత్యంత వైభవంగా అయ్యప్ప అభిషేకాలు మహా పడిపూజ,ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు నోముల శ్యామ్, అశోక్ గురు స్వాముల భజన కీర్తనలతో అయ్యప్ప స్వాముల పాట లతో వేదమంత్రాల నడుమ అయ్యప్ప పడిపూజను ఘనంగా నిర్వహించి అన్నదాన ప్రసాదం వితరణ చేశారు. పడిపూజ కార్యక్రమంలో పట్టణానికి చెందిన అయ్యప్ప భక్తులు స్వాములు తదితరులు పాల్గొన్నారు

# కోల్ ఇండియా కబడ్డీ టోర్నమెంట్ ముగింపు




విజేతగా డబ్ల్యూ సి ఎల్ సి ఎల్ సింగరేణి సంస్థకు రన్నరప్ ట్రోఫీ! ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 30 /కొత్తగూడెం ఏరియా: ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం, రుద్రంపూర్ నందు మూడు రోజుల పాటు 28.11.2025 నుండి 30.11.2025 వరకు నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీల ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి ఛైర్మన్ %ఙ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ హాజరై విజేత జట్లకు బహుమతులు అందజేశారు.ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా సాగగా... విజేత : డబల్యు.సి.ఎల్.లి మొదటి రన్నరప్ సింగరేణి సంస్థలి రెండవ రన్నరప్ ఎస్ఈసీఎల్ విజేతగా నిలిచాయిఛైర్మన్ %ఙ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ విజేత డబ్ల్యు.సి.ఎల్., మొదటి రన్నరప్ సింగరేణి, మరియు రెండవ రన్నరప్ ఎస్ఈసీఎల్ జట్లకు ట్రోఫీలను అందజేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. పోరాడి ఓడిన జట్లు నిరాశ చెందకుండా, క్రీడాస్ఫూర్తితో మరింత పట్టుదలతో కృషి చేసి వచ్చే ఏడాది ట్రోఫీని గెలవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఎన్. బలరామ్ మాట్లాడుతూ, 2025–26 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలను సింగరేణి విజయవంతంగా నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. గత మూడు రోజులుగా 8 అనుబంధ సంస్థలకు చెందిన కబడ్డీ జట్లు అద్భుతమైన క్రీడాస్ఫూర్తితో పాల్గొన్నాయని కొనియాడారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, క్రీడల్లో పాల్గొనడం వలన శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా దృఢంగా ఉంటారని తెలిపారు.బహుమతుల ప్రధానం అనంతరం ఒలంపిక్ పతాకాన్ని ఆవిష్కరించి , మూడు రోజుల కబడ్డీ పోటీల కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అధ్యక్షతన వహించిన ఈ ముగింపు వేడుకలకు ఛైర్మన్ ఎన్. బలరాం తో పాటు డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ %ఙ% ఎం) ఎం. తిరుమలరావు, గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) ప్రెసిడెంట్ వి. సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టీయూసీ) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి. త్యాగరాజన్, సిఎంఓఏఐ బీఈసీ జాయింట్ సెక్రటరీ రాజ గోపాల్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహా రావు, జిఎం (పర్సనల్) వెల్ఫేర్ %ఙ% సీఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్, జిఎం (ఫైనాన్స్) ఎం. సుబ్బారావు, ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్య నారాయణ రాజు, ఏజీఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) లు జీ.వి. మోహన్ రావు, కేసా నారాయణ రావు, వై.వి.ఎల్. వరప్రసాద్, బి. శివ కేశవరావు, యూనియన్ నాయకులు, అధికారులు, సిబ్బంది మరియు 8 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కు చింతల నాగరాజు కు ఆహ్వానం



కుత్బుల్లాపూర్ నవంబర్ 30 ( ప్రజా గొంతుక )డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిడిసెంబర్ 06 సందర్భంగా ఆదర్శనగర్ ఆడిటోరియంలో రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ముఖ్య అతిథులుగా కార్మిక నాయకుడు చింతల నాగరాజు ను తన నివాసంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ బుద్ధాల అమర్ బాబు, రాష్ట్రీయ దళిత సేవ జాతీయ అధ్యక్షుడు అవిధే జేమ్స్ ఓబీసీ అధ్యక్షుడు గూడ ఐలయ్య గౌడ్ లు కలిసి కార్మిక నాయకుడు చిత్తల నాగరాజు నివాసంలో ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.... మన తెలంగాణ గవర్నమెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడే ప్రభుత్వమని గుర్తు చేశారు. అంతేకాకుండా పేదల కోసం పనిచేసే మన ఇందిరా గాంధీ ప్రభుత్వమని తెలంగాణ ప్రవేశపెట్టిన పథకాలు ఎంతోమంది పేదవారికి ఫలితాలు ఇస్తున్నాయని గుర్తు చేశారు. అలాగే తెలంగాణలో ఉన్న ప్రజలందరికీ అన్ని వర్గాల ప్రజలందరినీ మన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం01 డిసెంబర్2025



# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులవిజయానికే కృషి చేయండి

నర్సాపూర్ ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 30: మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆదేశను సారము శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ మండలంలోని వివిధ గ్రామాల బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఐక్యమత్యంతో ఉండి అధిక స్థానాలు గెలవాలని, అన్నారు మాజీ సీఎం కేసీఆర్ ఆయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి గద్దెనికి ప్రజలను రైతులను మహిళలను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ ,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా సంఘాల ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన చిప్ప వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఆరోగ్యమే మహా భాగ్యం ఆరోగ్యాన్ని కాపుడుకోండి- 100 ఏళ్ళు సుఖంగా జీవించండి..చిప్ప వెంకటేశ్వర్లు కొత్తవాడ లోని పద్మశాలి ఫంక్షన్ హాల్ 80 ఫీట్ల రోడ్ నందు డాక్టర్ అంబటి విజయ్ కుమార్,ఎముకలు,కీళ్ళు వెన్నుముక,డా.నమ్రత నరములు మరియు మానసిక వైద్య నిపుణులు వరంగల్ వారిచే ఏర్పాటు చెయ్యబడ్డ ఉచిత ఆర్థో ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన చిప్ప వెంకటేశ్వర్లు నేత టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్




ప్రెసిడెంట్ కొత్తవాడ పరిసర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొన్నారు.400 మంది ఎముకలదృఢత్వ(బి ఎం డి )పరీక్షలుచేయించుకుని క్యాల్షియం హెచ్చు తగ్గులకు సలహాలుసూచనలు తీసుకున్నారు.ఉచితంగా అందరికీ మందుల పంపిణీ జరిగింది.ఇంతచక్కటి ఆరోగ్యశిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్లబృందానికి చిప్పవెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యెలుగం చిన్న కొమురయ్య,మంత్రి లింగమూర్తి,గజ్జెల ఓంకార్,బొల్లు సతీష్,సజ్జన్ నాయక్,కోడూరి నరేష్ మోక్ష,దానం రాజయ్య డా.అజయ్ కుమార్ అంబటి,నమ్రత దేవులపల్లి,రఘుపతి,మద్దె ఉమేష్,రాహుల్,మాధురి,అక్షయ,శిరీష హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# అయ్యప్ప మహా పడిపూజకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆహ్వానించిన మసనం శ్రీను

మసనం శ్రీను లక్ష్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల్ పట్టణంలోని మార్కండేయ నగర్ లో డిసెంబర్ 2న జరిగే శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆహ్వానించిన మసనం శ్రీను. పడిపూజ కార్యక్రమానికి హాజరవుతానని చెప్పిన మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ సభ్యులు మసనం సిద్దు,కోడి అశోక్,దీప నరేష్,ఆవుల నిఖిల్,దండు మహేష్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన సంజయ్ బాబు

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా మునుగోడు శాసనసభ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసిన చైర్మన్ పాశం సంజయ్ బాబు ముదిరాజ్ .నా ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలామోని శ్రీకాంత్ మరియు పాశం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు కలెక్టర్ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్లో సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ ఎన్నికల మాడల్ కోడ్ అమలులో ఉండటంతో పాటు, అధికారి వర్గం మొత్తం క్షేత్రస్థాయిలో



ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణ వంటి కీలక విధుల్లో నిమగ్నమై ఉండటంతో ప్రజావాణిని తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చిందన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు మరియు సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్కు రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తవగానే ప్రజావాణి కార్యక్రమం మళ్లీ పునరుద్ధరించబడుతుందని, అప్పటి తేదీలను ప్రజలకు ముందుగానే తెలియజేస్తామని వెల్లడించారు.జిల్లా ప్రజల సహకారం, అర్థం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# 4న నామినేషన్ వేసేందుకు సిద్ధం అవుతున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ గారి సతీమణి కాపా మధులత గారు.

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రస్తుత వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ గారి సతీమణి కాపా మధులత గారు పోటీ చేయనున్నారు.ఈ సందర్భంగా కాపా సుధాకర్ గారి దంపతులు మాట్లాడుతూ తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో స్వగ్రామానికి సేవ చేయాలనే గుణంతో కాంగ్రెస్ పార్టీ తరపునుంచి వారు బరిలో ఉండనున్నట్లు తెలిపినారు. ఈ మేరకు డిసెంబర్ నాలుగవ తేదీన కాపా సుధాకర్ ,కాపా మధులత గారు



నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. కిష్టాపురం, గొల్లగూడెం గ్రామ ప్రజలందరి మద్దతు మేరకు సర్పంచిగా బరిలో ఉంటున్నామని తెలియజేశారు. గొల్లగూడెం, కిష్టాపురం రెండు గ్రామాల ప్రజలందరూ అత్యధిక ఓట్ల వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గొల్లగూడెం, కిష్టాపురం గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కాపా సుధాకర్ గారు, కాపా మధులత గారు ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. గొల్లగూడెం మరియు కిష్టాపురం ప్రజలు రెండు గ్రామాల యువతి, యువకులు అభివృద్ధికి పట్టం కట్టాలని తెలియజేశారు.బిలి



# సన్రైస్టైర్వరల్డ్అగ్నిప్రమాదస్థలాన్ని పరిశీలించిన భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 30 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ సన్ రైస్ టైర్ వరల్డ్లో గురువారం తెల్లవారుజామున 4 గంటలకు జరిగిన భారీ అగ్నిప్రమాదంతో టైర్లు, మెషినరీ పూర్తిగా దగ్ధమై జరిగిన భారీ నష్టాన్ని పరిశీలించేందుకు, కార్ సెంటర్ యజమాని వెంకట్ రెడ్డిని అక్కడి వర్కర్స్ను కాలనీ వాసులతో కలిసి పరామర్శించి, అగ్నిప్రమాదం జరిగిన ఘటనా స్థలాన్ని పరిశీలించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ సందర్శనలో కాలనీ అధ్యక్షులు నారాయణ, సతీష్ చక్రవర్తి, ఉమాపతి, వెంకట్ రెడ్డి, ఎం.ఎన్. రెడ్డి, నగర్ అధ్యక్షులు శ్రీకాంత్, శంకర్, ఎశ్వంత్, కోటేశ్వర్ రెడ్డి, శ్రవణ్ బోస్, శ్రీకాంత్, రోహిత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ సర్పంచ్ బరిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొమ్మినేని. రామయ్య

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ పట్టణానికి చెందిన కొమ్మినేని. రామయ్య తెలుగుదేశం పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేయనున్నారు.ఆదివారం జరిగిన తెలుగుదేశం పార్టీ సమావేశం లో తల్లాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కేతినేని హరీష్ ఆధ్వర్యంలో ఈరోజు తెదేపా మండల కమిటీ నిర్ణయించడం జరిగింది. తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రతి వార్డులో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని నిర్ణయించడం



జరిగింది. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కేతినేని. హరీష్,టీడీపీ మండల అధ్యక్షులు సరికొండ. శ్రీనివాసరాజు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షులు మొక్క. క్రిష్ణర్జున్,టీడీపీ నాయకులు నారపోగు. ప్రసాద్,కొమ్మినేని. సత్యనారాయణ, గుంటుపల్లి. మహేష్, తుమ్మలపల్లి. రామారావు, పమ్మి. వెంకట చారి. చల్లా. నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నా బిడ్డకు సాయం చేసి ప్రాణం పోయండి..

ప్రాణాప్రాయంతో కొట్టుమిట్టాడుతున్న కూతురిని కాపాడాలని తల్లి వేడుకోలు.. ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తన కూతురు ప్రాణాంతకరమైన వ్యాధితో బాధపడుతుందని, దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తే నిండు ప్రాణాన్ని కాపాడుకోవచ్చునని ఓ తల్లి వేడుకుంటుంది. వివరాల ప్రకారం తల్లాడకు చెందిన కుసుమరాజు లక్ష్మి తన కూతురుకు వివాహమైంది. ఇటీవల ఆమె ప్రాణాంతకమైన వ్యాధితో బాధపడుతోంది. గుండె, మెదడుకు మధ్యలో ప్రమాదకరమైన రక్త గడ్డ ఉందని, అది రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుందని, దీంతో ఆమె ప్రాణానికి ప్రమాదం ఉందని డాక్టర్లు చెప్పారని తెలిపారు. ప్రస్తుతం వెంటిలేటర్ పై వైద్యాన్ని అందిస్తున్నారని, కళ్యాణికి నిరంతరం వెంటిలేటర్ సపోర్టు, ఐరిస్క్ రక్త




గడ్డలను కరిగించే ట్రీట్మెంట్ అవసరం ఉందని డాక్టర్లు తెలిపారని ఆమె చెప్పారు. వీటిని రక్త గడ్డలను కరిగించేందుకు ఆపరేషన్ కు సుమారు 10 లక్షలు ఖర్చు అవుతుందని, ఇప్పటివరకు తాము కొంత అప్పులు తీసుకొచ్చి బిడ్డను కాపాడుకున్నామని, ప్రస్తుతం తమ దగ్గర ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలిపారు. దాతలు ముందుకొచ్చి నా బిడ్డను ఆదుకోవాలని వేడుకుంటుంది. ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతున్న నా బిడ్డను స్వచ్ఛంద సంస్థలు, సేవా హృదయం ఉన్న వారు ముందుకు వచ్చి కాపాడాలని ఆమె విన్నవిస్తోంది. ఎవరైనా సాయం చేయాలనుకున్న దాతలు అకౌంట్ నెంబర్ 109810011003038.. ఫోన్ పే లేదా గూగుల్ పే చేయాలని లక్ష్మి వేడుకుంటుంది.లి

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎన్నికల అవకతవకలకుగట్టి బ్రేక్ : పెద్దపల్లిలోసర్వం సిద్ధం







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ఫ్రీ %ఽ% ఫెయిర్‌గా, పరిశీలకుడు అనుగు నర్సింహారెడ్డిపెద్దపల్లి పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహారెడ్డి సూచించారు. ఆదివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డీసీపీ కరుణాకర్, అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, వేణు తదితరులతో కలిసి ఆయన ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పరిశీలకుడు మాట్లాడుతూ ఎం.సి.సి అమలులో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలు వేర్వేరు ఉన్న చోట బ్యాలెట్ తరలింపులో పూర్తిగా అప్రమత్తత అవసరమని తెలిపారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు వైన్ షాపులు మూసివేయాలని ఆదేశించారు.అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల నమోదు కట్టుదిట్టంగా ఉండాలని, ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి, చిన్న ఫిర్యాదును కూడా నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. అభ్యర్థులు వినూత్న పద్ధతుల్లో ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశాలున్నందున నిఘా బృందాలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎఫ్ సి.టి, ఎస్.ఎస్.టి బృందాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.అనంతరం ఆయన శిక్షణా కార్యక్రమాలు, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స్‌లు, రవాణా వాహనాలు, చిహ్నాల కేటాయింపు తదితర ఏర్పాట్లపై సంబంధిత శాఖల వివరాలు సేకరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, పెద్దపల్లి జిల్లాలో మూడు విడతలుగా ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాల్లో 896 వార్డులకు, రెండో విడత డిసెంబర్ 14న 73 గ్రామాల్లో 684 వార్డులకు, మూడో విడత డిసెంబర్ 17న 91 గ్రామాల్లో 852 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. మొదటి విడతకు 823 నామినేషన్లు స్వీకరించినట్లు తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి అమలు చేస్తున్నామని, ప్రచార ఖర్చుల పర్యవేక్షణ కోసం ధరల జాబితా సిద్ధం చేశామని చెప్పారు. కలెక్టరేట్‌లో 24 గంటల హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి మూడు షిఫ్టుల్లో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలు, సభల అనుమతుల కోసం తహసిల్దార్%-%పోలీస్ సంయుక్త వ్యవస్థను అమలు లోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.నామినేషన్ ఉపసంహరణ తర్వాత ప్రలోభాలు పెరిగే అవకాశముందని, క్షేత్రస్థాయి బృందాలు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కుల%-%మతాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినవారిపై పోటీ నుంచి తొలగించే వరకు చర్యలు తీసుకునే అవకాశముందని హెచ్చరించారు. రౌడీషీటర్లు, గత ఎన్నికల్లో సమస్యలు సృష్టించిన వారిని బైండ్ఓవర్ చేయాలని ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సమావేశంలో ఆర్డీఓలు, పోలీస్ అధికారులు, జడ్పీ సీఈఓ, గ్రామీణాభివృద్ధి అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయలి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పాలి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా ప్రతి కార్యకర్త నాయకులు పనిచేయాలి మండలంలోనీ అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే మాధవరెడ్డి పిలుపునిచ్చారు ఆదివారం నెక్కొండ పట్టణంలో ని వాసవి కల్యాణ మండపం లో మండల స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాధవ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లు ప్రజలకు వివరించాలని కోరారు అభివృద్ధి ద్యేయం గా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్న%శీ%దుకు ప్రజలు అభినందిస్తున్నారు వారి సహకారం తో రాబోయే అన్ని గ్రామల లో స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు ఈ సమావేశంలో అధికార పార్టీకి ఓటు వేసి పల్లెల్లో అభివృద్ధికి బాటలు వేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండం రామానంద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, డాక్టర్ పులి అనిల్ కుమార్, మండల అధ్యక్షులు బక్కి అశోక్, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, లావుద్యా తిరుమల్, నర్సంపేట మున్సిపాలిటీమాజీ ఫ్లోర్లీడర్ వేముల సాంబయ్య , రవి కుమార్, మదాసి రవి, మండల ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భాను, రామాలయం కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష రాము, మహిళా మండల అధ్యక్షురాలు తాటిపత్రి నాగేంద్రమ్మ, మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి, దూదిమెట్ల కో మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి, దూదిమెట్ల కోలయ్య ,కొత్తపెల్లి రత్న%శీ%, బొమ్మెరాబోయిన రమేష్ ,సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి ,మండల కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సర్పంచ్ వార్డ్‌మెంబర్ నామినేషన్ల వెల్లువ ధర్మసాగర్ మండలంలో మొత్తం 40 నామినేషన్లు





ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ధర్మసాగర్ మండలంలో నామినేషన్ల దాఖలు ప్రక్రియ కొనసాగింది. మండల వ్యాప్తంగా సర్పంచ్, వార్డ్ మెంబర్ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఆదివారం సాయంత్రం వరకు మొత్తం 21 సర్పంచ్, 19 వార్డ్‌మెంబర్ నామినేషన్లు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.మండలంలో దేవనూరు గ్రామం నుంచి నాలుగు సర్పంచ్ నామినేషన్లు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జానకిపూర్ నుంచి రెండు, ధర్మపురం నుంచి రెండు, కరుణాపురం, క్యాతంపల్లి, నారాయణగిరి, రాయగూడెం, సాయి పేట గ్రామాల నుంచి ఒక్కో నామినేషన్ దాఖలైంది. కేశవనగర్ నుంచి రెండు, పెద్ద పెండ్యాల గ్రామం నుంచి మొత్తం మూడు నామినేషన్లు నమోదయ్యాయి. అన్ని గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది.వార్డ్‌మెంబర్ నామినేషన్లలో కూడా పోటీ ఉత్కంఠభరితంగా కనిపించింది. ధర్మపురం 5వ వార్డ్, ధర్మసాగర్ 2వ, 8వ వార్డులు, ఏలుకుర్తి 3వ, 5వ వార్డులు, జానకిపూర్ 7వ వార్డు, కరుణాపురం 5వ వార్డు, కేశవనగర్ 6వ వార్డు నుంచి ఒక్కొక్కటి దాఖలయ్యాయి.మల్లక్కపల్లి గ్రామంలో 1వ, 9వ, 10వ వార్డుల నుంచి నామినేషన్లు అందగా, నారాయణగిరి 7వ వార్డు నుంచి ఒకటి నమోదైంది. పెద్ద పెండ్యాల గ్రామం 1వ, 2వ, 4వ, 5వ వార్డుల నుంచి నామినేషన్లు స్వీకరించగా, సాయి పేట 3వ, 9వ వార్డుల నుంచి కూడా అభ్యర్థులు రంగంలోకి దిగారు.మొత్తం 40 నామినేషన్లు రావడంతో మండలంలో ఎన్నికల హోరాహోరీ స్పష్టమైందని అధికారులు తెలిపారు. గ్రామాల్లో అభ్యర్థుల అనుచరుల హర్షధ్వానాలు, ర్యాలీలు, ప్రచార వాహనాలతో సందడిగా మారినట్లు స్థానికులు పేర్కొన్నారు...



# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం, బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండల తొగర్రాయి గ్రామ 3వ వార్డ్ మెంబర్ బుస్సాని తిరుపతి గారు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి మన ప్రియతమ నాయకులు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి నాయకత్వానికి జై కొట్టి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందిఈసందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతున్నారు ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా ప్రజా ప్రభుత్వంలో భాగస్వామ్యం కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు చుక్కా రమేష్ క్లస్టర్ ఇంచార్జి ఆవుల నర్సింహారెడ్డి గ్రామ పార్టీ అద్యక్షులు రాస చేరాలు మండల కార్యదర్శి అమ్మ రోహిత్ మాజీ వార్డు సబ్యులు నరిగే బిక్షపతి కొక్కరకొండ అంజి గారు ,నరిగే ప్రవీణ్ తధితరులు పాల్గొన్నారు



# వాస్తవ్యులు బొగిశెట్టి వెంకటేశ్వర్లు-శ్రీలత ల కుమార్తె

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్నవంబర్/30అశ్వాపురం మండలం కేంద్రంలో ప్రవణ్య.పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వాదించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఈ కార్యక్రమంలో శీనన్న సైన్యం మండల అధ్యక్షులు ముత్తినేని వాసు, కాంగ్రెస్ మండల నాయకులు బానోత్ సదర్ లాల్,వలబోజు మురళీకృష్ణ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మల్లెం కరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బుగ్గారం మండలంలోని బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



జగిత్యాల జిల్లా నవంబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం మండలం లోని భారతీయ జనతా పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు ముఖ్య నాయకులు బీఆర్ఎస్ లో చేరారు.మాజీ మంత్రి, కొప్పుల ఈశ్వర్ సమక్షంలో వారు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన వారిలో సీనియర్ నాయకులు పోలంపల్లి మల్లేశం భారతపు గంగాధర్ పలువురు నాయకులు ఉన్నారు.జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ కార్యక్రమంలో బుగ్గారం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# నిజాయితీని చాటుకున్న జర్నలిస్టు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/30బస్సులో దొరికిన 20 వేలు నగదు కలిగిన పర్సును కండక్టర్ కి అందజేత.గాంధీ తన నిజాయితీని చాటుకున్నారు..కొత్తగూడెం నుండి మణుగూరు వెళ్ళే బస్సులో ప్రయాణిస్తున్న క్రమంలో తనకు దొరికిన ఓ పాత్రికేయుడి కి చెందిన నగదు కలిగిన పర్సును బస్సు కండక్టర్ కి అందజేశారు. పర్సులో 20వేల నగదుతో పాటు ముఖ్యమైన ఏటీఎం కార్డ్స్ వివిధ రకాల కార్డులు సైతం ఉన్నాయి. జర్నలిస్టు మానవత్వం చాటుకోవడంతో బస్సు ప్రయాణికులు, స్థానికులు తన నిజాయితీని చాటుకున్న పాత్రికేయుడు గాంధీ నిబద్ధత కలిగిన జర్నలిస్టు అంటూ అభినందనలు వెల్లువెత్తుతున్నాయి




# అశ్వాపురం మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత మనుమరాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ప్రజా గొంతుకు న్యూస్ నవంబర్/30 అశ్వాపురం మండలం సీతారాంపురం హన్విక పుట్టినరోజు సందర్భంగా అశ్వాపురం ఆరీఫా రోష్ని మరియు సీతారామపురం మానవీయ వృద్ధఆశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు బ్రడ్ పాకెట్స్ మరియు భోజనాలు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ షరీఫ్, కాంగ్రెస్ మండల నాయకులు బొబ్బాల నాగేశ్వరావు, రావులపల్లి వెంకటనరసయ్య,వృద్ధశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం01 డిసెంబర్2025

# బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి5వేలకోట్లుకేటాయించాలి.




డిసెంబర్ 20న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు.. డిసెంబర్ 23న ఇందిరా లిపార్క్ వద్ద భారీ ధర్నా.... కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ముగిసిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు నూతన కమిటీ ఎన్నిక ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 30)సూర్యాపేట: కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి రమణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్( వర్ధిల్లి బుచ్చి రాములు నగర్ )లో గత మూడు రోజులుగా జరుగుతున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహ సభలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 20న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. డిసెంబర్ 23న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద వేలాదిమంది కల్లుగీత కార్మికులతో మహా ధర్నా చేపడతామన్నారు. ప్రభుత్వం దిగి రాకుంటే అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. వృత్తిని ఆధునికరించి, నీరా తాటి, ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతి, యువకులకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. అభివృద్ధి పేరుతో తాటి, ఈత చెట్లను నరికి వేయడం మూలంగా గీత వృత్తి రోజురోజుకు అంతరిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహుళ జాతి సంస్థల లాభాల కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు. ఎన్నో పోషక విలువలు ఉన్న కల్లును ప్రచారం చేయకుండా బడా వ్యాపార వర్గాల ప్రయోజనాల కోసం పాలకులు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం ను ఆదాయ వనరుగా చూస్తూ విచ్చలవిడిగా మద్యానికి పర్మిషన్ ఇవ్వడం మూలంగా ఆ మద్యానికి బానిసై లక్షలాది కుటుంబాలు మృత్యువాతన పడుతున్నాయన్నారు. మద్యం వల్ల జరిగే నష్టాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేయాలన్నారు. కల్తీ కల్లు పేరుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్న కల్లుగీత వృత్తికి నష్టం కలిగించే చర్యలకు పాలకులు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గీతా కార్మికుల సంక్షేమం కోసం ఏ ఒక్క పథకం ప్రవేశపెట్టలేదన్నారు. దేశీయ వస్తువులను వాడండి అని ప్రధాని మోడీ చెబుతూ ప్రకృతి పానీయం నీరా, కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని ప్రశ్నించారు. సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయని విమర్శించారు. వీరికి మాత్రం ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లభిస్తుంది కానీ కల్లు వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద కలిగిత కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. తమ హక్కుల సాధన కోసం కల్లుగీత కార్మిక సంఘం నాయకత్వం ఐక్యంగా ఉద్యమించాలని అప్పుడే కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కోటికి పైగా తాటి ఈత చెట్లు ఉన్నాయని, దీని ఆధారంగా లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న కల్లుగీత వృత్తికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్రంలో కల్లుగీత సొసైటీలలో 2,23,000ల మంది గీతా కార్మికులు ఉన్నారన్నారు. 4000 సొసైటీలు, 3600 టి ఎఫ్ టి లు ఉన్నాయని చెప్పారు. కల్లుగీత వృత్తిలో ఉపాధి, ఆధునీకరణ పద్ధతులు అవలంబించడం కోసం టాడి కార్పొరేషన్ ఉన్నప్పటికీ దాని కృషి నామమాత్రంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం 60,70 కోట్లు మాత్రమే కేటాయించి,25,30 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణ కు ఇటీవల కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేపట్టి సంవత్సరం దాటినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కేవలం 20,000 మందికి మాత్రమే కాటమయ్య రక్షణ కవచం ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కల్లుగీత కార్మికులకు పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షల పెంచుతామని ఇచ్చిన హామీలు నీటి మూటలు గాని మిగిలిపోయాయని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనములో గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ప్రారంభించ లేదన్నారు. 8 కోట్లు వెచ్చించి నిర్మించిన మిషనరీ తుక్కుబట్టి పోయిందన్నారు. హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ ప్రభుత్వ విధానాల మూలంగా మూతబడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలు పైబడిన గీతా కార్మికుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఏండ్లు గడుస్తున్నా అతి గతి లేదన్నారు. గీత కార్మికులందరికీ బైకులు ఇస్తామని, గత ప్రభుత్వం ఆశ చూపించింది కానీ ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఇస్తామని చెప్పింది తప్ప నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని 560 జీవో ఉన్నప్పటికీ అమలు కావడం లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన ఈ జీవోను సవరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీవో ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. కల్లు గీత వృత్తిలో ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నందున సభ్యులందరికీ గీతన్న బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్గూరి గోవింద్, రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మద్ది అంజిబాబు, నాయకులు ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, నోముల వెంకన్న, వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.కల్లుగీత కార్మిక సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక.... కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభల ముగింపు సందర్భంగా 19 మందితో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, 105 మందితో రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం.వి రమణ, ప్రధాన కార్యదర్శిగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎల్గూరి గోవింద్, బోలగాని జయరాములు, గౌని వెంకన్న, బాలే వెంకట మల్లయ్య, ఉషగాని వెంకట నరసయ్య, గౌని సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శులుగా ఎస్ రమేష్ గౌడ్, బండ కింది అరుణ్ గౌడ్, బూడిద గోపి, చౌగాని సీతారాములు, ఎస్ వెంకట్ గౌడ్, బుర్ర శ్రీనివాస్, యమ గాని వెంకన్న, సహాయ కార్యదర్శిలుగా మద్ది అంజిబాబు, కొండం కరుణాకర్, రాగిరి కృష్ణయ్య( మరొకటి కోఆప్షన్ పెట్టారు ) లను ఎన్నుకున్నారు.








## వివాహవేడుకలకు హాజరైన

భీమ్ ఆర్మీ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు బల్గేర మోజెష్.-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బల్గేర డేవిడ్ జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండ లం, బల్గేర గ్రామానికి చెందిన. కర్మ సైయగాళ్ల అబ్రహం పెద్ద కుమారుడు భాస్కర్ వెడ్స్ గీత ల వివాహానికి హాజరై నూతన దంపతులకు అక్షంతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో దయాకర్,రవి, సిమోన్, బాబు, భాస్కర్, ఇసాక్, అనిల్, సుందర్ రాజ్, యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని స్థాపించిన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం పినపాక ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/30 కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంకు బహుమతిగా వచ్చిన చారిత్రాత్మక పర్వదినం: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి చరిత్రలో బంగారు అక్షరాలతో నిలిచిపోయే రోజు సమీపిస్తున్నది. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా స్థాపించబడుతున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ యొక్క ప్రారంభోత్సవం జరగబోతుండడంతో జిల్లా మొత్తం ఉత్సాహ వాతావరణంలో ఉంది. దేశంలో భూ శాస్త్ర పరిశోధనలకు శాస్త్రీయ దారితీసే, భవిష్యత్ తరాలకు అవసరమైన ఉన్నత విద్య అందించే ఈ యూనివర్సిటీని ప్రత్యేక ప్రాధాన్యతతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం రాష్ట్రం మాత్రమే కాదు, దేశానికే గర్వకారణంగా నిలుస్తోంది. ఈ చారిత్రాత్మక యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి త్వరలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రానుండడంతో, జిల్లా మొత్తం ముమ్మర సిద్ధతల్లో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో ఈ రోజు జిల్లా కేంద్రంలో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి హాజరైన వారు:రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చైర్మన్ రాయల నాగేశ్వరరావుజిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, సిబ్బంది. సమావేశంలో ముఖ్యమంత్రి పర్యటనలో అమలు చేయాల్సిన పలు విషయాలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగే కార్యక్రమాల ప్రణాళి

## నర్సంపేటమెడికల్ కాలేజీకి ఓంకార్ పేరు పెట్టాలి



ఎం సిపిఐయు పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేటలో నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ జనరల్ ఆసుపత్రికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మహనీయులు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ పేరును పెట్టాలి ఈరోజు చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎం సిపిఐ యూ పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ వచ్చేనెల 5న నర్సంపేట కు ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా నర్సంపేటలో 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి కామ్రేడ్ ఓంకార్ గారి స్మృతి వనం ఏర్పాటు చేయాలని.అదేవిధంగా నర్సంపేట లోని మినీ స్టేడియం కు అయినా ఓంకార్ గారి పేరు పెట్టాలని అన్నారు . ఈరోజు నర్సంపేట మెడికల్ కాలేజీ నిర్మించిన స్థలం ఎంసీపిఐ (యు) పార్టీ భూ పోరాటం ఫలితంగా అనే రక్షించబడిందని అందుకోసం ఎం సిపిఐ (యు) నాయకత్వం జైలుకు కూడా వెళ్ళింది అన్నారు . కామ్రేడ్ ఓంకార్ గారు ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని నర్సంపేట పేరును దేశవ్యాప్తంగా వినిపించడం లో ఓంకార్ పాత్ర కీలకమన్నారు .వారి పేరు చిరస్థాయిగా ఉండాలంటే వారి చరిత్రను నిలపాలన్నారు . ఓంకార్ గారి త్యాగాలను రాజకీయ విలువలను ఆదర్శాలను ముందు తరాలకు అందించే విధంగా ఉండాలని అన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని పిలుపు నిచ్చిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట నియోజకవర్గంలో అన్ని మండలాల ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో నేడు పంచాయతీ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్ని మండలాల నాయకులకు పంచాయతీ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. అదే విధంగా డిసెంబర్ 5న నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి పర్యటనని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు.



## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురునాథం చెరువు శుభ్రత

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 30 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాధం చెరువు పరిసర ప్రాంతాల్లో, వాకర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యర్థాల తొలగింపు కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులతో కలిసి చెరువు చుట్టు ఉన్న వ్యర్థాలను, ముళ్లకంపలను తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ%ా% గుర్నాధం చెరువు చుట్టూ ఉన్న చెత్త, ముళ్లకంపలను తొలగించేందుకు కాలనీవాసులు, యువత ముందుకు రావడం చాలా ప్రశంసనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువుల సంరక్షణకు ప్రత్యేకంగా కృషి చేస్తోందని గుర్తుచేస్తూ, మన కాలనీలలోని చెరువులను కాపాడటం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైపోవడానికి ప్రధాన కారణం స్థానికుల నిర్లక్ష్యం అని, “అది మన చెరువు కాదు” అనే భావనను మార్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు మన జీవిత వ్యవస్థలో ఒక భాగమని భావించినప్పుడే వాటిని రక్షించుకునే పరిస్థితి ఏర్పడుతుందని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులు, గుర్నాధం చెరువు పరిసర కాలనీల వాసులు, వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు, వాకర్స్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని ఆదరించండి



ప్రజా గొంతుక, బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పదంలో ఉందని సుమారు 20 వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజరై పనులు నడుస్తున్నాయని, సుమారు 100కు పైగా కొత్త రేషన్ కార్డులు మరియు పేద ప్రజలకు సన్న బియ్యం, ఫ్రీ బస్సు ,ఉచిత విద్యుత్తు, ఇవన్నీ ప్రజా సంక్షేమం కొరకు కాంగ్రెస్ పార్టీ అనతి కాలంలోనే నెరవేర్చిందని గతంలో 10 సంవత్సరాలు ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ సస్యశ్యామలంగా అభివృద్ధిలో ముందుకు పోతుందని, కాంగ్రెస్ పార్టీకి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కేమిడి స్వప్న పరిదే శ్రీనివాస్ కు ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలని టిపిసిసి జాయింట్ కన్వీనర్ నరేష్ కోరారు.

## బండనాగారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, బండ నాగారం గ్రామానికి చెందిన గూడెమూల ప్రభాకర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రకటించడంతో కోడువటూర్ క్లస్టర్లో నామినేషన్ వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే బండనాగారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామానికి నిధులు వచ్చే విధంగా ప్రభుత్వంతో పోరాటం చేస్తానని తెలియజేశారు. ప్రజల సమస్యలు రైతుల సమస్యలు ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఇజ్జగిరి రాములు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, బండ నాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి రాములు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు ప్రకటించడంతో నేడు కోడువటూర్ క్లస్టర్లో నామినేషన్ వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే బండనాగారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామానికి నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని, ప్రజల సమస్యలు రైతుల సమస్యలు ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ అవకాశం కల్పించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు.

## ఆశీర్వదిస్తే ప్రజలను కాపాడుకుంటా



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామ ప్రజల కష్టకాలంలో, ఆపదసమయంలో అండగా నిలుస్తూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న రామన్న ఇప్పుడు సర్పంచ్ పదవికి బరిలోకి దిగారు. గ్రామంలో ప్రతి గడపలో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని పోతుల రాములు యాదవ్ స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రకారం సర్పంచ్ పదవి తాను పోటీ చేయడానికి అవకాశం రావడంతో గ్రామానికి మరింత సేవ చేసే అవకాశంగా భావించి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు.కరోనా సమయంలో గ్రామంలోని అనేక కుటుంబాలు ఆర్థికంగా మరియు సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో తాను స్వయంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా గ్రామంలో మృతి చెందిన కుటుంబాలకు తనవంతు ఆర్థిక సహాయం అందించానని, మరింత సేవ చేయడానికి అవకాశం ఇవ్వాలని కోరారు.పోచన్నపేట అభివృద్ధి కోసం, ప్రతి కుటుంబం ముందుకు సాగేందుకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని సేవగా మరలిస్తాను" అని రామన్న హామీ ఇచ్చారు.గ్రామాభివృద్ధి, పారదర్శక పరిపాలన, ప్రజల సంక్షేమం కోసం పని చేయడమే తన ప్రధాన లక్ష్యమని రామన్న తెలిపారు. ఎన్నికల వేళ పోచన్నపేట రాజకీయ వాతావరణంలో ఆయన పోటీ కొత్త చైతన్యం నింపనుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.



## 948 నామినేషన్లు .. 2 తిరస్కరణ

ప్రజాగొంతుక (పాపన్నపేట, నవంబర్ 30)పాపన్నపేట మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం అధికారులు నిర్వహిస్తున్న స్క్రూటీని ని సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ .. మెదక్ ఆర్డిఓ రమాదేవితో కలిసి పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొదటి విడత సర్పంచ్,వార్డ్ మెంబర్ స్థానాలకు .. పాపన్నపేట మండలంలో 40 గ్రామ పంచాయతీలకు గాను సర్పంచ్ స్థానాలకు 221, 348 వార్డు సభ్యుల స్థానాలకు 727 నామినేషన్లను స్వీకరించడం జరిగిందన్నారు. మొత్తం 948 రాగా ఆదివారం స్క్రూటీని ని చేయగా 2 నామినేషన్లు తిరస్కరణ చేయడం జరిగిందన్నారు. వార్డు సభ్యుల ప్రపోజర్స్ వారికి సంబంధించిన వార్డులో లేరు వివరాలు తప్పుగా సమర్పించినందున వారు వేసిన నామినేషన్స్ తిరస్కరణ చేశామన్నారు. ఎంపీడీఓ విష్ణువర్ధన్ తదితరులు ఉన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 30)సూర్యాపేట:విద్యానగర్



రామలింగేశ్వర స్వామి దేవాలయంపై సోషల్ మీడియాలో వచ్చిన వార్తలలో వాస్తవం లేదని, కొందరు కావాలనే వీడియోలు తీసి ఆలయ ప్రతిష్ట దెబ్బ తినే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆలయ కమిటీ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య అన్నారు.ఆదివారం రాత్రి దేవాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయంలో నిత్యం అర్చనలు, అభిషేకాలు, హెూమాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్తీకమాసంలో జరిగిన పూజలలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, ఇతర స్వాములు, భక్తులు పాల్గొన్నారని అన్నారు.ఇటీవల సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం జరిగిన రోజున ఊరేగింపులో భక్తులు సంతోషంగా నృత్యాలు చేస్తూ ఆలయంలోకి రావడం జరిగిందని అన్నారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ మాట్లాడుతూ తాను గత 11 సంవత్సరాలనుండి దేవాలయంలో పూజలు చేస్తున్నానని అన్నారు. రామలింగేశ్వర స్వామి దేవాలయం ఈ ప్రాంతంలో ఎంతగానో ప్రసిద్ధి చెందిందని, స్వాములు ఇక్కడికి వస్తున్నారని, తాము ఆలయ పవిత్రతను పెంచుతున్నామే తప్ప దెబ్బతినే కార్యక్రమాలు చేయడం లేదని అన్నారు.ఆలయంలో మహిళా భక్తులు నిత్యము సేవకు వస్తున్నారని, వారి మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రచారం చేయడం మంచిది కాదన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ,అనంతుల సందీప్ కుమార్ ,అనంతల దుర్గాప్రసాద్, కమిటి సభ్యులు వాసా కృష్ణ, తెడ్ల ప్రభాకర్ రావు,భరత్, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/ 30పినపాక మండలం.ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి...టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు డిమాండ్. పినపాక: భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా పినపాక మండలం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 12 వ మండల మహాసభ మండల ప్రధాన కార్యదర్శి బి రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి వెంటనే ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు చెందిన అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని , ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డిఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మండల మహాసభలో సంవత్సర కాలంగా జరిగిన కార్యకలాపాల నివేదికను ప్రధాన కార్యదర్శి బి. రాంబాబు ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి ఆమోదించారు. అనంతరం పినపాక మండల శాఖకు సంబంధించి ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి ఎస్ కె. పాషా వ్యవహరించారు.టీ ఎస్ యుటిఎఫ్ పినపాక మండల నూతన కమిటీ మండల అధ్యక్షులుగా పి బాబురావు, ప్రధాన కార్యదర్శిగా బి .కాంతారావు, ఉపాధ్యక్షులుగా కె. కేశవరావు, సి హెచ్. మంగతాయి, కోశాధికారిగా మోహన్ కుమార్, మహిళా కన్వీనర్ గా ఎస్. కనక లక్ష్మి, ఆడిటర్ గా యన్. సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు